ఎల్లప్పుడు
అస్గర్‌అలీ మహ్మద్‌అలీ
పెర్‌ఫ్యూమర్స్, లక్నో వారి
వివిధ రకముల అత్తర్లు, జర్దా, తలనూనె, పన్నీరు వాడండి.
భ్రాంతి మేనేజరు.
అస్గర్‌అలీ మహ్మద్‌అలీ పెర్‌ఫ్యూమర్స్
గుల్జార్ హౌస్, హైదరాబాద్

సంపుటము 11 సంచిక 132 Eand. 1926. Reg H. 48.

# గోలకొండపత్రిక

(100567)

హైదరాబాద్, సోమవారం 20-5-57

సంపాదకుడు: వి.న. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

## సిమ్లాలో ...

సిమ్లా, మే 19: సిమ్లా ... ఎక్కువగా పడుతున్నవి- ... పోయింది- 7గంటల ఎడతెగని వర్షం ... అనంతరం ... సంతా నిశ్శబ్దమయంగా కనిపించింది- మే నెలలో ప్రతి వ్రతం రంగు రంగుల శోభను కొల్పుతూంటే మూలవిధి విధింపబడిన ప్రదేశంగా కనబడింది- కట్టడ ... నెలలో ఉంటుంటే 40 డిగ్రీల ఫారెన్‌హైట్‌కు తగ్గింది.

# భూస్వాములవద్ద పరిమితికిమించి ఎక్కువభూమి లేకపోవచ్చు

## భూమిలో అధిక భాగం మధ్యతరగతి, సన్నకారు రైతుల చేతిలోనే ఉన్నదని శ్రీసంజీవరెడ్డి వివరణ

## గ్రామాధికారులకు వైద్య, విద్యా సౌకర్యాలు

### వేతనాల హెచ్చింపు డిమాండును వదలుకుంటే ప్రభుత్వం ఆలోచింపగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

హైదరాబాద్, మే 19

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వము గ్రామసహాయకులకు వారిపిల్లల కు వైద్య మరియు విద్యాసౌకర్యాలను కల్పించే విషయం పరిశీలిస్తున్నదని తెలిపారు.

గ్రామ సహాయకుల ఉద్యోగం లో ఉన్నంతవరకు అనర్హతను చేయడం వీలుగా కొంతభూమిని ప్రత్యేకించడం జరుగగలదని అట్టి అవకాశం ఉన్నదని వీరు అన్నారు. గ్రామాధికారుల ఆందోళనకు సంబంధించి వారి వేతనాలు పెంచిన విధ ... మరికొన్ని ప్రభుత్వ ఉద్యోగులకు ... గా ... ప్రభుత్వ ఉద్యోగులకు ... ఇతర ... యిచ్చినట్లుగా వీరికి కూడా వేతనాలు ఇవ్వడం ... భారం ... ముఖ్యమంత్రి అన్నారు. "దానికి బదులుగా అనర్హత తీసివేస్తే వస్తూలు చేయకుండా ఉంటే సరే గ్రామాధికారుల అవసరంకూడా ఉండదు కదా" అని ముఖ్యమంత్రి అన్నారు. "దానికి బదులుగా వారికి వైద్య సౌకర్యాలను పొందడానికి అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం ఆలోచించగలదు" అని వీరన్నారు. ప్రభుత్వం అనుసరించే గ్రామాధికారుల పద్ధతిని మార్చవలసిన్నదా అని విలేకరులు ప్రశ్నించగా దీనితో మరికొన్ని యిబ్బందులు కలవని వీరన్నారు. సావధానంగా ఆలోచించాల్సి ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు.

## మే 23 న జపాన్ ప్రధాని ఢిల్లీరాక

### అగ్రానుండి 25 న కరాచి ప్రయాణం

న్యూఢిల్లీ, మే 19

జపాన్ ప్రధాని కిషి మే 23 న భారత రాజధాని నగరానికి వస్తున్నారు. ఇక్కడ గడిపే రెండురోజులలో వీరు ప్రధాని నెహ్రూతో ఇండో జపాన్ ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను గూర్చి అలు ఆయుధ పరీక్షల గూర్చి ఉభయదేశాలు సమష్టిగా తీసుకోనగలిగిన చర్యలను గూర్చి చర్చించగలరు. ఢిల్లీకి రాగానే ప్రధానితోనూ ... వీరి సంప్రదింపులు ... ప్రధాని మే ... కరాచి మరునాడు ... అగగలరు- వాణిజ్య విషయం గూడా వీరు సంప్రతిస్తారు. ... అయితే ఢిల్లీలోగా 72 మంది ... ఉన్నట్లు ... భారత దేశంనుండి తిరుగుబాటుకొంటున్నవి ... దేశం ... నుండి ... ఎలక్ట్రిక్ విషయమేగాని ... ప్రధానితోటి ... దేశ ... ఉన్నట్లు ... 23 న రేడియో ...

## ఉన్నతస్థాయి వినోదప్రదర్శనం

(స్వ. వి)

హైదరాబాద్, మే 19

అంతరరాష్ట్ర అభివృద్ధిగోష్ఠి, తెలంగాణ కళాకర్తల సమాఖ్య సంయుక్తంగా నిన్న రాత్రి స్టాన్లీ గరల్స్ హైస్కూలులో 17, 18 తేదీలనాటి చక్కని వినోద కార్యక్రమాలను కమ్యూనిటీ అభివృద్ధి ఉద్యోగులు నిర్వహించారు. అయితే నిన్నటి ప్రదర్శన కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా దోసపాడు గ్రామ బాలానంద సంఘ సభ్యులైన వీరుడోలు బాలబాలికలు "కోలాటము" మిగిలిన అంశాలన్నిటికంటే ఎక్కువ ప్రశంసలను అందుకొన్నవి. సంబంధిత ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆఫీసర్ శ్రీ సుబ్బలాలారి సత్యనారాయణ ఆ పిల్లల బృందానికి బహుమతిని ప్రకటించారు.

ఈ మూడు రోజుల వినోద కార్యక్రమాలను అభివృద్ధి కమీషనర్ శ్రీ పి. పుల్లారెడ్డి, డిప్యూటీ అభివృద్ధి కమీషనర్ శ్రీ జి. శేషాద్రి, డిప్యూటీ డి. పి. ఐ., కమ్యూనిటీ అభివృద్ధి శిక్షణశాఖ డైరక్టర్ శ్రీ అయంగారు, ప్లానింగ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీ జి. వీరాచారులు పర్యవేక్షణ చేశారు.

నిన్న రాత్రి 20 అంశాలు కార్యక్రమంలో ఉన్నవి. మైసూరుకు చెందిన లక్ష్మి నృత్యం చేసింది- హిందూయత్ సాగర్‌లో ఎన్. ఇ. ఓ. శిక్షణ పొందుతున్న కొరియాలకూడ నృత్యం చేశారు- గోదావరిజిల్లా శిక్షణ కేంద్రానికి చెందిన శ్రీ పరాల సత్యనారాయణరెడ్డి, ప్రసాదరావు, ఆంజనేయులు, సూర్యనారాయణరావు, కాంతారావు "రిహార్సల్స్" అనే హాస్యనాటికను ప్రదర్శించారు. సాయుధర్లగోట పాలెంపైన్సు విద్యార్థులు హులీనృత్యం చేశారు- అమ్మనబ్రోలు గ్రామవాసి "పిల్లి నాటకం" ప్రదర్శించారు. మంచాల ఎన్. ఇ. ఓ శ్రీయుత జి. సర్వన్న ప్రార్థనగీతం పాడింది. గోవన్న పాలెం మరియు సాయుధర్లగోట శిక్షణ కేంద్రాలలోనివారు పాటలు పాడారు. సంగ్యాం జేసిన్ వ్యవసాయ పాఠశాలవారు "గ్రామోద్ధరణ" అనే నాటికను ప్రదర్శించారు. ఇదేవిధంగా కాకినాడ ఇ. జి. సి., కాట్లు జేసిన్ వ్యవసాయ పాఠశాల బూర్జ గ్రామ, సాయుధర్లగోట ఇ. జి. సి., రాజేంద్రనగర్ ఇంచార్జ్ ఎన్. డబ్ల్యు., తుర్పూర్ బ్లాక్ వారలు ప్రకటన "యమునిగోర్టు" చూపిన హాస్యనాటకమును నిర్వహించారు. శ్రీ జి. కనకయ్య (కాకి

వీరగ్రామస్థుల్ని ... ప్రదర్శిస్తారు. 24 న కడి రాజమహేంద్రను దర్శిస్తారు తరువాత భారత అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను కలుస్తారు.

## శ్రీ సంజీవరెడ్డి జన్మదినోత్సవం

హైదరాబాద్, మే 19

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 44 వ జన్మదినోత్సవ సందర్భంగా నేడు మంత్రివర్గసభ్యులు, ప్రభుత్వకార్యదర్శి వదిన విరమిస్తున్న శ్రీ పి. పుల్లారెడ్డి, కొత్త ప్రభుత్వకార్యదర్శి శ్రీ ఎం పి పాయ్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ, శ్రీ టి. అంజయ్య, మంచిల్ సింగ్ ప్రభృతులు ఐ-ఎన్-టి-యు-సి-లు ఇచ్చిన 'గ్రీన్‌లాండ్స్' పార్టీలో ముఖ్యమంత్రిని అభినందించారు.

## ధరల తగ్గింపుకు టి. టి. కె. సూత్రం

### "ఊరేగింపులు తీసి రు. 15 కే మణుగు బియ్యం కొనండి"

కలకత్తా, మే 19

కేంద్రార్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడొక కమ్యూనిటీ కేంద్రానికి శంకుస్థాపన చేస్తూ తాను ప్రజలపై పన్నులు వేయడం వలన వారిలో పలుకుబడిని సంపాదించలేకపోయానన్నారు. "నేనుభవనులపైనున్నులు వేస్తాను. ఒకోసారి బీదలపైకూడ వేస్తాను- మీ యిండ్ల నిర్మాణంలో మీకు సహకరించినట్లుగానే దేశనిర్మాణంలోకూడ సహకరించండి" అని ఆయనన్నారు.

ప్రజలు కొంత ప్రోత్సాహాన్ని చూపితే ప్రభుత్వం కొంత సహాయం చేయగలదని ఆయనన్నారు.

"ఆహార ధాన్యాల ధరలు పెరిగినవి- తగ్గితే మాకేమీ కాదు. దానిని సరిచేయాలని ప్రయత్నిస్తున్నాం. సరసభరలలో బియ్యం మీకు లభించేటట్లు చేస్తాము. ఊరేగింపులు తీసి రు. 15 కు మణుగు బియ్యాన్ని కొనండి. ధరల్ని తగ్గించడంలో ప్రభుత్వం నిజాయితీ చేయగలిగితే అలా చేస్తుంది ప్రభుత్వం అందుకే ఇంకా" అని ఆయనన్నారు.

కొండ) తుర్పూర్ బ్లాక్ వారికి చెందిన కక్షు బహుమతిని ప్రకటించారు-

అయితే ఆయనకు వేసాలను ముగ్గురు చెప్పడంవలన ఆయా ప్రదర్శనలు అంతగా రక్తికట్టలేదు. వేసాలు వేసి తమ ప్రజ్ఞను చూపడానికి అనేకమంది బాలికలు ముందుకు వస్తున్నప్పటికీ శ్రీ పాత్రల్ని పుట్టపుడే నిర్వహించి అవసరాన్ని పాలు కావడంలేదాంతనియం. ఇకముందు ఈ లోపాన్ని సవరించడం చాల అవసరం.

మొత్తంమీద ఈ వినోద ప్రదర్శనలవల్ల నగరవాసులలో చాల మంది ఈ మూడు రోజులూ చక్కని కాలక్షేపం అగింది ఈ ప్రదర్శనలలో పెద్ద అంశాలు చాల ఆకట్టుకొనే స్థాయికెదిగి తలుపులు ప్రశంసల్ని అందుకోవడం గర్వకారణం.

## 'కేరళలో భూసంస్కరణల్ని శ్రద్ధగా గమనిస్తాను'

హైదరాబాద్, మే 19

తమ నిర్ణయించబోయే న్యాయమైన పరిమితికి మించి భూస్వాములవద్ద ఎక్కువభూమి ఉండక పోవచ్చునని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు. కేరళలోని భూస్వాములవద్ద పరిమితికిమించిఉన్న భూమి చాలతక్కువని ఆ రాష్ట్ర రెవెన్యూమంత్రి యిటీవల చేసిన ప్రకటనను ప్రస్తావించి ఆంధ్రలోకూడ అదేపరిస్థితి ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ భూమిలో ఎక్కువభాగము మధ్యతరగతి, సన్నకారు రైతుల ఆధీనంలో ఉండటంవలన నిర్ణయించబడే పరిమితికి మించినభూమిఎక్కువగా భూస్వాములవద్ద ఉండక పోవచ్చునన్నారు.

సంయుక్త కమిటీసభ్యులు కమతభూమిని కుంచుకోవడం అక్రమం కాదన్నారు, అయితే ఎకరానికి పరిమితికిమించినభూమి ఉండదు.

కేరళలో కమ్యూనిస్టుప్రభుత్వం చేసిన్న భూసంస్కరణల్ని జాగ్రత్తతో గమనించగలమని అయనన్నారు.

### తిరుపతిలో కొత్త ఆసుపత్రి

100 పడకలుగల ఆసుపత్రిని- 15 లక్షలఖర్చుతో తిరుపతిలో రాష్ట్రప్రభుత్వం త్వరలో నిర్మిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు-

తిరుమల దేవస్థానం రు. 10 లక్షల్ని, కొంగాయిబ్యాంకు రాయ కృష్ణరావుయారు- రు 5 లక్షల్ని భవన నిర్మాణానికి యిస్తామని వాగ్దానం చేశారు

ప్రస్తుతం తిరుపతిలోగల 80 పడకల ఆసుపత్రిప్రస్తుతి వైద్యశాలగామార్చబడుతుంది.

హైదరాబాదులోని ప్రభుత్వ మెడికల్ కళాశాలభవనాలు పరిపోనందున మరికొన్ని కొత్తభవనాల్ని నిర్మించి, దానికి గాంధీ మెడికల్ కాలేజీని విలీనంచేయడం జరుగుతుందని ఆయనన్నారు- అయితే సీట్ల సంఖ్య తగ్గించబడదు, హైదరాబాదులో హాస్టళ్లగ్రాడ్యుయేట్ వైద్య డిగ్రీలను ప్రవేశపెట్టే ప్రశ్నను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయనన్నారు.

దక్షిణకోస్తా కాల్వల సమస్యపరిష్కారం ఎప్పుడు జరుగుతుందో తక్షణ సమాధానం చెప్పలేనని ముఖ్యమంత్రి అన్నారు.

### ఢిల్లీ ప్రయాణం

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మే 31 వ తేదీన బయలుదేరి ఢిల్లీకి వెళ్ళి జూన్ 5 వ తేదీన తిరిగి వస్తారు- జూన్ 5,6 తేదీలలో అఖిల ఎ-ఐ-సి-సి. అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ తిరుగుబాటు వర్గంలో పర్యటించి ఉపఎన్నికలలో ప్రచారం చేస్తారు.

## దేశప్రజలలో ఐక్యత అవసరం

### దేశరక్షణపై శ్రీ కృష్ణమీనన్

అంబాలా, మే 19

భారతప్రభుత్వ రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి ఉదయం ఎన్. ఎ. జైన్ కళాశాలకు స్నాతకోత్సవమిస్తూ, మన దేశ రక్షణకు ప్రజలలో దేశసేవానక్తి, పట్టుదల, విశ్వాస అవసరమున్నాయి. దేశరక్షణ ప్రజల శీలం, సమైక్యతలోనే ఉన్నదన్నారు.

## అభివృద్ధి బ్లాకులలో అంబర్ చరఖాలు

### ప్రవేశ పెట్టబడుతాయని కేంద్రమంత్రి శ్రీ దేశెల్లడి

హైదరాబాద్, మే 19

శ్రీ దేశ్పాండే ఉపాధ్యాయ నేడు కేంద్రప్రభుత్వ కమ్యూనిటీ అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఎస్. కె. దేశ్ ముఖ్ తమ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లను కొందరిని ఎన్. ఇ. ఓ లుగా పంపి ప్రాజెక్టులు చేయడం, కొందరిని డైరక్టుగా రిక్రూట్ చేయడం ... విస్తృతి చేశారు, ఇకముందు ... విధంగానే చేయడం జరుగుతుందని మంత్రి హామీయిచ్చారు- అంబర్ చరఖాలభివృద్ధి బ్లాకులలో ప్రవేశ పెట్టబడుతుందనికూడ మంత్రి అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శ్రీ పాయ్ నియామకం

### రెవిన్యూబోర్డుసభ్యుడుగా అనంతరామన్

హైదరాబాద్, మే 19

రెవెన్యూ బోర్డు రెండవ సభ్యుడు ఎస్. పురుషోత్తమ్ పాయ్ ఐ. సి. ఎస్. ఓ. పుల్లా రెడ్డి స్థానే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా నియమింప బడినారు-

శ్రీ పుల్లారెడ్డి భారత ప్రభుత్వ రక్షణశాఖ కార్యదర్శి పదవి స్వీకరించడానికై రేపు ఢిల్లీకి బయలు దేరుతున్నారు.

పాయ్ ప్రధాన కార్యదర్శిగా నియామకం చేయడంతో ఐ. సి. సు. ప్రస్తుతం ఐ. సి. ఎస్- రెవెన్యూ బోర్డు రెండవ సభ్యుడు కాగలరు. తత్ఫలితంగా మూడవ సభ్యునిగా సాంఘిక సంక్షేమం కార్మిక శాఖ కార్యదర్శి కె. ఎస్- అనంతరామన్ ఐ. సి. ఎస్. మూడవ సభ్యుడు కాగలరు.

పురుషోత్తం పాయ్ వయస్సు 50 సంవత్సరాలు ప్రఖ్యాత జి. వి. స్వామి విస్సా శేషపాయ్ కుమారుడు 1939 లో ఐ. సి. ఎస్. లో చేరారు. గుంటూరుజిల్లా ఒంగోలులో తొలిత కలక్టరుగా నియమింప బడినారు తుంగభద్రపథకంలో ట్రయినింగ్ పూర్తి చేసుకున్నారు- 1938 నుండి 40వరకు శివగంగ డివిజన్‌గా పంపబడినారు. 1940 నుండి 53 వరకు కేంద్ర మరియు సంకీర్ణ మద్రాసు ప్రభుత్వాల క్రింద పెద్దపెద్దపదవులలో పనిచేశారు- 1952లో భారతప్రభుత్వ గృహవసతి విద్యుత్శక్తి సరఫరా శాఖల కార్యదర్శి తత్పశ్చాత్ సిండికేట్ బ్యాంక్ ఛైర్మన్ మే నేజింగ్ డైరెక్టరు, 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత రెవెన్యూ బోర్డు సభ్యునిగా నియమింప బడినారు. శ్రీ పాయ్‌కి బాగా తెలుగు వచ్చును-

## ఇటలీ కొత్త మంత్రివర్గం

రోం, మే 19

కాను 20 మంది సభ్యులగల మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయగలిగినట్లు ఇటలీ క్రిస్టియన్ డెమొక్రాట్ సెనేటర్ అడోనాలో పెర్కు ప్రకటించారు.

ద్వితీయ ప్రపంచయుద్ధకాలంలో ఇటలీ ఫాసిజం విధ్వంసమవడంతో దండెత్తి వచ్చిన అమెరికా మరియు శిక్ష విధించిన తరువాత మంత్రిపదవిలో బుజ్జగింపుమంత్రి, ప్రధానిగా ఉంటూ- ఉపప్రధానిగానున్నపెల్లా, ఇంగ్లాండియాని (రక్షణ), ఫెల్లాండో, కంట్రోని (అంతర వ్యవహారాలు) పిలిరెలా అనరియెట్టి (ఆర్థిక), గిలియెమోడికి (రైలు), ఇటలిరెలా కొలంబో (వ్యవసాయం, లోయిగిగి (కార్మిక) మున్నగువారు కొత్త మంత్రివర్గంలో ఉన్నారు-

## సమితిలోచైనాకు వెంటనే ప్రాతినిధ్యం యివ్వాలి

### నెహ్రూ-భండారునాయకేల సంయుక్త ప్రకటనలో అభ్యర్థన

కొలంబో, మే 19

భారత ప్రధాని నెహ్రూ, సింహళ ప్రధాని భండారునాయకే తమ చర్చల అనంతరం నేడొక సంయుక్త ప్రకటనలో చైనాను ఐక్యరాజ్యసమితిలో చేర్చుకోవాలని విజ్ఞప్తిచేశారు.

సూయజ్ కాలువ సమస్యపరిష్కారానికి పరిష్కారం కనుగొనడానికి పరిశీలనకు పంపాలన్నా, పశ్చిమ ఆసియా పరిణామాలకు విశాలాన్ని వారు వెలిబుచ్చారు.

సమస్యపరిష్కారానికి పరిశీలన సూత్రాలను కాంక్షించి నిర్ణయాలను ఉభయ ప్రభుత్వాలూ పునఃపరిశీలన చేశారు-

స్వాతంత్ర్యాన్ని పొందిన నూనాన వారు అభినందించారు-

అణుయుద్ధంవస్తే మానవ జాతి సర్వనాశనం తప్పదని వారు పేర్కొన్నారు- అణు ప్రయోగాలవలన చాల హాని చేకూరుతున్నది- ఎంత త్వరగా విజ్ఞప్తులు చేసినా అమెరికా, రష్యా, బ్రిటన్ ఈ ప్రయోగాల్ని విరమించకపోవడం విచారకరం- పెంటనే ఈ ప్రయోగాల్ని నిరాటంకపడంవల్ల అంతర్జాతీయ ఉద్రిక్తతల్ని నివారణాధీకరణలో ఒక పెట్టు ఎక్కిస్తున్నట్లు కాగలదు- అందువలన అణు ప్రయోగాల్ని అగ్రరాజ్యాలు వెంటనే విరమించాలి-

పశ్చిమ ఆసియా సమస్యల పరిష్కారాన్ని అక్కడి ప్రజలే విడువాలి.

ఉభయ ప్రధానులూ ఒకరి అభిప్రాయాల్ని ఒకరు అర్థం చేసుకొని అంతర్జాతీయ సమస్యలపై ఒకరి భావాల్ని ఒకరు తెలుసుకొన్నట్లు చాలవరకు విశ్వాసము కనబడిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు-

చైనాను సభ్యత్వం లేనిదే సమితి పూర్తి ప్రాతినిధ్యం ఉండదు-

ఇండియా, సింహళ సభ్యత్వం సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కరించబడగలవని ఆశాభావమును అనంయుక్త ప్రకటనలో ఉభయ ప్రధానులూ వ్యక్తపరిచారు-

## దురాక్రమణను యికసహించం

### కాశ్మీర్ విషయమై మీనన్ ప్రకటన

శ్రీనగర్, మే 19

భారతప్రభుత్వ రక్షణశాఖా మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ పౌరసన్మానానికి సమాధానమిస్తూ కాశ్మీర్‌పై మరో దురాక్రమణను ఇండియా సహించదని, మన జాతీయ సమైక్యతను అన్నివిధాల పరిరక్షించుకోవడం మన విధి అని అన్నారు.

"పాకిస్తాన్‌లోనూ అన్నిదేశాలలో స్నేహంగాఉంటూ శాంతి విధానాన్ని అనుసరించడానికి భారతదేశం కృత నిశ్చయమైఉంది. కాశ్మీర్‌లో పాకిస్తాన్ అదుగిడడానికి సమ్మతించే ప్రసక్తి లేదు" అని ఆయనన్నారు.

దేశాన్ని శాసనరాష్ట్రాలుగా విభజించడంలో పర్యవసిత కలతలను విచారాన్ని వెలిబుచ్చి 'వ్యక్తి అరాధన' ను విరమించి, ప్రతి సమస్యనూ దాని మంచి చెడ్డలనుబట్టి పరిశీలించాలన్నారు-

"భారత సైన్యంయొక్క విశ్వసనీయత ఎప్పటికైనా ఎదుర్కొంటే, దేశాన్ని రక్షించడం అని అయనన్నారు. విదేశాలలో భారత సైన్యం శాంతి సేవ చేసింది.

భారత సర్వసేనాని జనరల్ తిమ్మయ్యతోనూ ఢిల్లీ మంత్రి యిచ్చిన్న సలహా పద్ధతి శ్రీ కృష్ణమీనన్ అతనుగాక శ్రీనగర్‌కు వెళ్ళారు.

## శ్రీ టి. ప్రకాశం

హైదరాబాద్, మే 19

ఉస్మానియా అనుమతితో ఉపన్యాసం యిస్తున్న శ్రీ టంగుటూరి ప్రకాశం పరిస్థితి అందోళనకరంగా ఉంది- అయిన పటికీ పరిస్థితి న్యుమోనియా వచ్చింది.

## సమితికి మెజార్టి

మోలాపూర్, మే 19

జిల్లా స్థానికసంస్థల ఎన్నికలలో కాంగ్రెసుకు 21 స్థానాలకుగాను సంయుక్త మహారాష్ట్రసమితికి యిచ్చిన 28 స్థానాలు లభించినవి- ఇక 5 స్థానాలు ఫలితాలు వెల్లడి కావలసి ఉంది.

గత 15 సంవత్సరాలుగా కాంగ్రెసు సంవత్సరాలుగా కాంగ్రెసు బోర్డులో అధ్యక్షమెజార్టిని కలిగి ఉండేది- గత జనరల్ ఎన్నికలలో జిల్లాలోని 12 లో 10 స్థానాలు కాంగ్రెసుకే వచ్చినవిగూడ.

## ప్రణాళిక అమలులో కలిగే చిక్కులు

### సవాలుగా స్వీకరించాలని కేంద్ర ఉపమంత్రి మిశ్రా

సిమ్లా, మే 19

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలుజరపడంలో ఎదురయ్యే యిబ్బందులను చూసి వెనుకంజ వేయడంగాక, ఈ సవాలును ఎదుర్కొనాలని కేంద్ర ప్లానింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎస్. మిశ్రా ఇక్కడ అన్నారు.

# పంజాబీ భాషలో కాల్పనిక సాహిత్యం

## శ్రీ ఖుష్వంత్ సింగ్

...ముఖ్యమైన ప్రసంగంలో పంజాబీ కాల్పనిక తలమానికాలైన ఇద్దరు రచయితలనుగూర్చి ప్రస్తావించదలచాను వారిలో నవలా రచయిత శ్రీ నానక్ సింగ్ రెండవవారు కథానికా రచయిత కర్తార్ సింగ్ దుగ్గల్.

ఇద్దరినిగూర్చిమాత్రమే ప్రస్తావించడానికి రెండుకారణాలున్నాయి. ఒకటి కాల్పనికసాహిత్య రచయితలను ఇద్దరిని పేర్కొనవలసినదని ఏ పంజాబీనైనా అడిగినట్లయితే అతడు ముప్పాతిక మూడు పాళ్ళు నానక్ సింగ్, దుగ్గలేపేర్లనే పేర్కొనుటయు, రెండవకారణం ఏమిటంటే, ఈ చిన్నప్రసంగంలో ఎవరినిగూర్చి సవిస్తరంగా చెప్పక ఊరికే రచయితలపేరులను ఏ కరువు పట్టడం నిష్ప్రయోజనం.

పంజాబీభాషలో చెయ్యితిరిగిన నవలా రచయితలలో నానక్ సింగ్ అగ్రగణ్యుడనడానికి సందేహంలేదు. ఆయన అనంఖ్యాకంగా పుస్తకాలు రచించారు. ఆయనవ్రాసిన పుస్తకాలెన్నో నేనెప్పుడూ లెక్కపెట్టలేదు గాని, వాటిసంఖ్య సుమారు 40 అయినాఉంటుందని నా అంచనా. ప్రతి అరేనెలలకు ఒక కొత్తపుస్తకాన్ని ఆయన వెలువరిస్తూఉంటారు. సుప్రసిద్ధకవి భాయా వీరసింగ్ తర్వాత బహుజనాదరణ పాత్రుడైన ఆధునికరచయిత ఈయనేఅనాలి. ఆయన రచన లన్నిటిలోకి ఎక్కువ ప్రజాదరణపొందిన అదంఖోర్, 6 నెలలకిందట వెలువడిన బంజార్ అనే నవలలనుగురించి ప్రస్తావిస్తారు.

సాహిత్యఅకాడెమీ పనుపున అదంఖోర్ హిందీలోకి యితర ప్రాంతీయ భాషలలోకి అనువదించబడుతున్నది. వచ్చే ఏడుమీలో కొందరికి అదిలభ్యం కావచ్చును. పోతే బంజారునుగాని ఆయన యితరకృతులనుగానియితర భాషలలోకి యిప్పుడప్పుడే అనువదించడం పనకపోవచ్చును. అయినా నానక్ సింగ్ నవలఒకటి మచ్చుకు చదివితే, మొత్తంమీద ఆయనభాష శైలిఎట్టివో సులభంగా గ్రహించవచ్చును. ఆయనశైలి, భాష అన్ని పుస్తకాలలోనూ సామాన్యంగా ఒకే విధంగాఉంటాయి నానక్ సింగ్ స్వతస్సిద్ధంగా కథారచయిత తన రచనలలో భూమిసంస్కరణలనుగూర్చి కొన్ని సందేశాలను పొందుపరచాలని ఆయన ప్రయత్నించినప్పటికీవాటిలో పాఠకులదృష్టిని ముఖ్యంగా ఆకర్షించేది కథాగమనమేకాని, ఆ సందేశాలుకాదు ఆయన రచనలలోని పదగుంభనమూ పాఠకుణ్ణి అంతగా ఆకర్షించదు

నానక్ సింగ్, కర్తార్ సింగ్ దుగ్గల్ ఈ ఉభయులకు ఒకవిషయంలో పోలికఉంది. అదేమిటంటే, నానక్ పలెనే దుగ్గల్ కూడా విరివిగా గ్రంథాలు రచించాడు ఇంతబహుళంగా పుస్తకాలు వ్రాసేవారిలో ముందుగావియే లోటుపాట్లయితేఉంటాయో అవిఅన్నీ ఈయన రచనలలోను ఉన్నాయి చెప్పవలసింది ఎక్కువగా ఏమీ లేకపోయినా, విస్తరించిచెప్పడం ఈ లోపాలలో ఒకటి.

దుగ్గల్ వ్రాసిన నవలలూపద్యాలు ఉత్తమశ్రేణికిచెందినవి కాకపోయినా ఆయనరచించిన కథానికలలో ఉత్కృష్టమైనవి కొన్నిఉన్నాయి. వచనరచనలు ఆధునికులందరిలోకి ఎక్కువగా చెయ్యితిరిగిన రచయిత దుగ్గలేఅనిచెప్పాలి. నానక్ సింగ్‌వలె ఆయన శ్రవణకటువైన ఇంగ్లీషు పదాలను అయినదానికీ, కానిదానికీ ఉపయోగించడు దుగ్గల్ సున్నితమైన వ్యక్తిత్వంగల రచయిత. పాతావరణాన్ని, హృదయోద్వేషాలను ఆయన నైపుణ్యంతో చిత్రించగలడు ఆయన మొదట్లో రచించిన స్పేర్ సార్, ఎప్పటి పటియాన్‌వంటి పుస్తకాలు ప్రాంతీయభాషలలో త్వరలో వెలువడగలవని ఆశిస్తున్నాను. యురోపియన్ భాషలలోనూ, హిందీ, బెంగాలీ, ఉర్దూవంటి కొన్ని దేశభాషలలోనూ ప్రచురించబడిన కాల్పనిక సాహిత్యంతో పోల్చిచూస్తే పంజాబీ సాహిత్యం చాలావెనకబడిఉందనిఅనిపించకమానదు. పంజాబీ భాషలో యింతవరకు ప్రథమశ్రేణికిచెందిన కాల్పనికసాహిత్య రచయిత ఎవరూ అవతరించనలేదని చెప్పవలసి ఉంటుంది. ఇక యువతరానికి చెందిన రచయితలలో అక్కడక్కడ కొందరు మధ్యరకంకథకులుమాత్రం ఉన్నారు. ఇందుకు కారణాలేమిటో తేలిగ్గానే పోల్చుకోవచ్చు నను కుంటాను- పంజాబీ రచయితలలో పరభాషలకుచెందిన, పరదేశాలకు చె[illegible] సాహిత్యంలో నిష్ణాతులైన [illegible] ఇట్టి రచయితలువ్రాసిన పుస్తకాలే పంజాబీ బాలబాలికలకు పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించబడడం శోచనీయం. అంతకంటే ఇతరభాషలలోని ఉత్తమరచనలను చక్కగా అనువదింపజేసి వాటిని పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించడం యుక్తమే అనిపిస్తుంది. ఆధునిక పంజాబీరచయితలుఎక్కువ శ్రమలేకుండా సులభాయానంగా పేరు ప్రఖ్యాతులను ఆర్జించుకోగలిగారు. ఉత్తమతరగతి రచనలులేనికారణం చేత మధ్యరకంరచనలే ప్రశస్తి కాంచాయి. ఇదిప్రోత్సాహహేతువు అనటానికిబదులు ప్రమాణాలు క్షీణించడానికి కారణభూతమైంది బహుశా వాస్తవపరిస్థితి నేను చిత్రించినంత శోచనీయంగా లేకపోవచ్చును. 10 ఏళ్ళకిందటికంటే ఈనాడు పంజాబీలోఎంతోఎక్కువమందిరచయితలు నవలలు, కథానికలు వ్రాస్తున్నారు మన పత్రికలలోని రచనా ప్రమాణాలు క్రమంగా అభివృద్ధి చెందుతున్నాయి. బహుశా వీటి అన్నిటి పర్యవసానంగా పంజాబీ భాషలోకూడా ముందుముందువిటాల్ స్టాయ్‌వంటి రచయితో, లేదా శరత్తు, ప్రేమచందులవంటి రచయితలో ఆవిర్భవిస్తారేమో ఎవరుచెప్పగలరు.

# ఆసియా మహిళా నాయకురాండ్రు

## అమెరికా కాంగ్రెసు, సుప్రీం కోర్టులను సందర్శన

వాషింగ్టన్, మే 19

ఇండియా, పాకిస్తాన్ సింహళాలతోసహా 12 ఆసియా దేశాల నాయకురాండ్రు అమెరికా సుప్రీం కోర్టును యిటీవల సందర్శించారు అక్కడ వారికి జస్టిస్ ఫెలిక్స్ ఫ్రాంక్ ఫర్టర్ అతిథ్యమిచ్చారు.

ఈ నాయకురాండ్రు న్యూయార్క్‌లో మూడువారాలపాటు జరుగుతున్న సమాజ కార్యక్రమగోష్ఠిలో పాల్గొంటున్నారు వీరు కాంగ్రెస్ సమావేశం ఒకదానికి హాజరు కావడమేగాక, సెనెటర్ మార్గరెట్ చేజ్ స్మిత్‌ను, తదితర సెనెటర్లను కలుసుకున్నారు.

19 మంది మహిళలు ఒకజట్టుగా శనివారంనాడు న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ వచ్చారు. సమాజ కార్యక్రమాలను గూర్చిన వారిగోష్ఠిని విదేశీయుల సంఘంవారు ఏర్పాటుచేశారు లాబాపేక్షలేని, స్వతంత్రమైన నాయకురాండ్ర సంఘమిది. అమెరికానాయకురాండ్రతో సమాచార అనుభవ వినిమయ కార్యక్రమం క్రింద అమెరికాకు వచ్చే బృందాలలో రెండవ బృందంవారు ఈ స్త్రీలు

ఐదు రోజులపాటు వీరి వాషింగ్టన్ పర్యటనను కేటీ స్మారకనిధి వారు ఏర్పాటుచేశారు. స్త్రీ వీటర్లలీగ్ వారు ఆ సంస్థ గౌరవార్థం పది సంవత్సరాల క్రిందట ఏర్పాటుచేసిన పరిశోధక విద్యానిధి ఇది.

అమెరికాలో వుండగా ఈ మహిళలు అమెరికా స్త్రీల బ్యూరో ముఖ్యురాలు అమెరికా కార్మికమంత్రి సహాయకురాలు అయిన శ్రీమతి ఏలిస్ లియాపాల్టును, అమెరికా ఆరోగ్య విద్యా, సంక్షేమశాఖ పిల్లలబ్యూరో ఉపముఖ్యాధికారిణి శ్రీమతి ఎలిజబెత్ హెచ్ రాస్‌ను, తదితర ఉద్యోగినులను కలుసుకుంటారు.

ఈ మహిళలతో హోవార్డు విశ్వకళా పరిషత్తులో ఒక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. విశ్వకళా పరిషత్తు ప్రతినిధులను, అతిథులను వారు తమ గౌరవార్థం ఇవ్వబడే తేనీటి సందర్శంలో కలుసుకుంటారు

ఇండియా ప్రతినిధులు వీరు: బొంబాయి నగరపు న్యాయవాదిని, సంపాదకురాలు, పౌరనాయకురాలు అయిన శ్రీమతి మితన్‌లాయ్, కేరళ రాష్ట్ర శాసనసభా సభ్యురాలు శ్రీమతి లీలా ది. మీనన్

ఈ బృందంలో ప్రాతినిధ్యమివ్వబడిన సింహళం, పాకిస్తాన్, ఇండోనీషియా, కంబోడియా, జపాన్, బర్మా, తాయిలెండ్, కొరియా, ఫిలిప్పీనులు, సింగపూర్, ఫార్మోజాలవారుఉన్నారు

# ఖనిజాల ఎగుమతుల పెంపుదల

## ౧౯౫౬ లో విదేశ ద్రవ్యపు నిలవలు పెరుగుదల

న్యూఢిల్లీ, మే 19

భారతదేశం 1956 లో ఖనిజాల ఎగుమతులవల్ల అంతకుముందునంవత్సరంకంటె 7 కోట్ల రూ లు ఎక్కువ ఆర్జించింది 1956 లో ఖనిజాల మొత్తం ఎగుమతులవిలువ 33.7 కోట్ల రూ లు

తొలి పంచవర్ష ప్రణాళికాకాలంలో ఖనిజపు ఎగుమతులవల్ల 200 కోట్ల రూ లు విలువగల విదేశద్రవ్యం లభించింది. ముడిఇనుము ఎగుమతి వల్ల మూడున్నరకోట్ల రూ. లు లభించాయి 1956 లో 16,92,626 టన్నుల ముడిఇనుము ఎగుమతి చేయబడింది ఉక్కుధర పెరగడం వల్ల విదేశమార్కెట్టులలో ఇనుముకు గిరాకిపెరిగింది మాంగనీసు ముడి ఖనిజం ఎగుమతులు 1.4 లక్షల టన్నులుతగ్గాయి. మైకా ఎగుమతులు పెరిగాయి

# పంజాబులో చేనేత పరిశ్రమ

## శ్రీ జి. ఆర్. భాయి

(పారిశ్రామిక శాఖ డైరెక్టరు)

పంజాబులో చేనేతపరిశ్రమ ప్రాచీన కాలంనుంచి వర్ధిల్లుతూ వచ్చింది. విదేశాలలో భారతదేశం జరిపిన జవుళి వ్యాపారానికి పంజాబు రాష్ట్రపు చేనేత కార్మికులు విశేషంగా చేనేత వస్త్రాలు సరఫరా చేసేవారు.

అయితే దేశంలో పరిశ్రమలు వృద్ధిచెందుతున్నకొద్దీ, భారతదేశంలోని యితర రాష్ట్రాలలోవలె పంజాబులోకూడా చేనేత పరిశ్రమ క్షీణింపజొచ్చింది భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1853లో మొదటి జవుళి మిల్లు స్థాపింపబడింది ఆ తరువాత 50 సంవత్సరాలలోనూ సాధింపబడిన అభివృద్ధి ఫలితంగా 1914 నాటికి భారతదేశం ప్రపంచంలో ఎక్కువగా నూలు వస్త్రాలు ఉత్పత్తిచేసే దేశాలలో నాలుగవ స్థానంసంపాదించింది జవుళి మిల్లుల సంఖ్య హెచ్చడంతో చేనేత పరిశ్రమకు గట్టిదెబ్బ తగిలింది

అయితే ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో బట్టలకు కొరత ఏర్పడింది. దానితో, చేనేత పరిశ్రమకు తగిన ప్రోత్సాహం లభించింది

దేశంలో 1942 వ సంవత్సరంలో చేనేత మగ్గాల సంఖ్య 20 లక్షలు కాగా, 1950 51 నాటికి వాటిసంఖ్య 28 లక్షలకు హెచ్చింది పంజాబులో కూడా మగ్గాలసంఖ్య విపరీతంగా పెరిగింది. అయితే 1947 ఆగస్టులో దేశవిభజన జరిగిన తరువాత ముస్లిం నేతపని వారు పాకిస్థానుకు తరలిపోవడంతో కొత్తగా నేత పనివారికి శిక్షణ గరపవలసి వచ్చింది

గత శతాబ్దంలో అనేక సమస్యలను ఎదుర్కొనవలసివచ్చినది యీ పరిశ్రమ చాలావరకూ కుదుటపడి, నిలదొక్కుకోగలిగింది. కాజాలెక్కలనుబట్టి యీపరిశ్రమే పంజాబులో ప్రధానమైన కుటీర పరిశ్రమ అని

# చేనేత పరిశ్రమ- మార్కెటింగ్ సమస్యలు

## శ్రీమతి పుపుల్ జయకర్

(అఖిల భారత చేనేత సంస్థ సభ్యురాలు)

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో 225 కోట్ల గజాల చేనేత వస్త్రాలు ఉత్పత్తి కావాలని లక్ష్యం నిర్ణయించబడింది అయితే యీ లక్ష్యాన్ని ఆదేశంగా కాకుండా, సూచనగా మాత్రమే స్వీకరించవలసిఉంది ఎందుచేతనంటే, ఉక్కు, సిమెంటుకువలెగాక, రోజురోజుకూ మారుతూఉండే ప్రజల అభిరుచులనుబట్టి ఉత్పత్తి చేసినప్పుడే చేనేత వస్త్రాలు సులభముగా అమ్ముడుపోతాయి. అందుచేత, గిరాకీనిబట్టి ఉత్పత్తి కార్యక్రమం కొనసాగవలసిఉంది.

చేనేత వస్త్రోత్పత్తి కేంద్రాలకూ, వాటి విక్రయాలకాలాలకూ సమన్వయం కుదర్చడానికి వ్యస్తుతం వివిధమైన సౌకర్యమూ లేదు కొన్నిరకాల చేనేత వస్త్రాలకు కొరత ఏర్పడుతోంటే మరికొన్ని రకాల చేనేత వస్త్రాలు అమ్ముడుపోక గుట్టలు గుట్టలుగా నిలవ ఉంటున్నాయి. గ్రామప్రజలకూ- పట్టణవాసులకూ, ధనవంతులకూ, విదేశీయులకూ తగిన విధంగా, రకరకాలుగా యీ వస్త్రాలను ఉత్పత్తి చేయవలసిరావడము కారణంగా యీ సమస్య మరింత క్లిష్టతరమైనదాన్ని చాల్చింది.

చేనేత వస్త్రాల ఎగుమతికి అనాదిగా వస్తున్న మార్కెట్లు తగ్గిపోయాయి స్వదేశంలోకూడా కొన్ని సమూనాలపై ప్రజలకు మోజు పెరుగుతూఉండడంతో సంప్రదాయసిద్ధంగా వస్తున్న సమూనాలలో ఉత్పత్తి అయిన చేనేత వస్త్రాలు విక్రయం కావడంలేదు.

ఈమధ్య నేను కుంభకోణము వెళ్ళాను. కుంభకోణం పట్టునేత చీరల తయారీకి పెట్టింది పేరు. అనాదిగా ఆ పరిశ్రమకు వర్ధిల్లుతూవచ్చింది. అయితే, ఇప్పుడు అక్కడి నేత పనివారంతా సినిమాలవైపు దృష్టి మరల్చారు సినిమాలలో కనిపించే క్రొత్తక్రొత్త సమూనాలతో చీరలు ఉత్పత్తి చేస్తున్నారు. కంచి చీరలకూ, మద్రాసు చీరలకూ ఇప్పుడు బొంబాయిలోనూ, ఉత్తరభారత దేశంలోనూ గిరాకీ హెచ్చుగాఉంది. చాదరీలో తయారైన చీరలు మద్రాసులో విరివిగా అమ్ముడుపోతున్నాయి

అందుచేత, బాడకందార్ల అభిరుచులను గమనిస్తూ, వాటికనుగుణముగా ఎప్పటికప్పుడు చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేసినప్పుడే అది లాభదాయకం కాగలదు.

### ఎగుమతి వ్యాపారం

ఇకి, ఎగుమతి వ్యాపారరంగములోకూడా ఎన్నో మార్పులు కనిపిస్తున్నాయి. ఇదివరకు చేనేత వస్త్రాలకు బాగా గిరాకీ ఉన్నదేశాలలో ఇప్పుడు కుచ్చుకైనా వాటిని వాడటంలేదు పైగా అమెరికా, యురోపా మొదలైన క్రొత్త క్రొత్త ప్రాంతాలలో వీటికి గిరాకీ రోజురోజుకూ హెచ్చుతోంది. దక్షిణ అమెరికాలో వీటికిఉండే విక్రయావకాశాలను గురించి ఇంకా పరిశీలన జరపవలసిఉంది.

ఏదో ఒక మారుమూల పల్లెలో ఉండి, చేనేత వస్త్రోత్పత్తి చేసుకునే కార్మికులకి ప్రజల సూతనావసరాలను గురించీ, తదితర సమస్యలను గురించీ తెలియదు అందుచేత యీ సమస్యలన్నిటినీ పరిశీలించి చేసి, వాటిని పరిష్కరించి, ఎప్పటికప్పుడు చేనేత కార్మికులకు వారికి అర్థమయ్యే భాషలో నూతన సమూనాలనిస్తూ, ఉత్పత్తి కార్యక్రమమును పెంపొందించవలసి ఉంది.

అయితే, ఇది వివిధంగా సాధ్యపడుతుంది? అఖిల భారతచేనేతవస్త్ర విక్రయసంఘం బొంబాయి తరఫున దేశంలో అనేక విక్రయశాలలు నెలకొల్పబడ్డాయి ఒక ప్రాంతపు చేనేత వస్త్రోత్పత్తి కార్యక్రమాన్ని గురించి మరొక ప్రాంతానికి తెలియజేసేందుకుగాను అంతర్‌రాష్ట్రీయ విక్రయశాలలనుకూడా నెలకొల్పడము అవసరం. క్రొత్త నమూనాలను రూపొందించే కార్యక్రమమును యీ విక్రయశాలలొక్కటే నిర్వహించలేవు కార్మికు లుత్పత్తి చేసిన వస్త్రాలనుఅమ్మిపెట్టి, ఎలాంటి వస్త్రాలకు గిరాకీలేదో ఆ విషయాన్ని గురించి మాత్రమే అవి చేనేత పనివారికి తెలియజేయగలవు.

### క్రొత్తరకాలకు గిరాకీ

అఖిలభారతచేనేతసంస్థ నెలకొల్పనున్నసమూనాకేంద్రాలేయీ క్రొత్త రకాలను రూపొందించ వలసిఉంది. మార్కెటులో వస్త్రాలు పుష్కలంగా ఉన్నప్పుడు అందమైన సమూనా వస్త్రాలే ఎక్కువగా అమ్ముడుపోతాయి. అన్నిరకాల ఆదాయ వర్గాల కికీ హుడా క్రొత్త సమూనాలమీద మోజు ఉంటూనే ఉంటుంది బట్ట నునుపుదనమూ, అందమైన సమూనాలే కాదు, వస్త్రాల విక్రయాధిక్యానికి కారణము- పర్కా రంగులూ, క్రొత్త నూలునూ వాడుతూ, అందంగానేసి, సరసమైన ధరలకు అమ్మినప్పుడే చేనేత బట్టలను ఎక్కువగా కొంటారు

ఈ సమూనా కేంద్రాలలో అనేక విభాగాలుంటాయి. కళా విషయాలు తెలిసినవారు ఒక విభాగంలోనూ, రంగుల విషయాలు తెలిసిన వారు మరొక రంగంలోనూ, నూలు వ్యవహారాలు తెలిసిన నిపుణులు మరొక విభాగంలోనూ పని చేస్తూ ఉంటారు ఈ సమూనా కేంద్రాలు అనేక విధాలుగా పరిశోధనలు జరిపి మేలిరకం, నాణ్యమైన, అందమైన వస్త్రాలను ఉత్పత్తి చేయించడానికి దోహదం చేస్తాయి

బొంబాయి, మద్రాసు, కాశీ, కలకత్తాలలో యీలాంటి నాలుగు సమూనా కేంద్రాలను నెలకొల్పాలని ఉద్దేశింపబడింది. ఒకవైపున ప్రజల అభిరుచులను గుర్తిస్తూ, మరొకవైపున చేనేత కార్మికులకు తదనుగుణ్యమైన సలహానిస్తూ అటు ప్రజలకూ, ఇటు చేనేత రంగానికీ సేవ చేయడమే యీ సమూనా కేంద్రాల లక్ష్యం.

### మన ప్రాచీన సంప్రదాయం

సమూనా కేంద్రాల స్థాపన మన దేశానికేమీ క్రొత్తకాదు మౌర్య రాజులు సంస్థాన సమూనా కేంద్రములను నెలకొల్పినట్లు కౌటిల్యుని అర్థశాస్త్రంలో పేర్కొనబడింది ఆయా ఋతువులనుబట్టి ఆ కేంద్రములలో క్రొత్తక్రొత్త సమూనాల్లో వస్త్రాలను ఉత్పత్తి చేసేవారట. ఆ కేంద్రాలలో నేత పనివారు, దూది ఏకువారూ, రంగు పనివారూ కూడా ఉండేవారట తమ పనిలో అత్యంత నైపుణ్యం, చూపిన పని వారికి హారములూ మొదలైన విలువైన ఆభరణాలను బహూకరించే వారటకూడా ఆతరువాతికాలంలో మొగలాయి సుల్తానులుకూడా ఇలాంటి జవుళి పారిశ్రామికశాలలను ఏర్పరచిన సంగతి చరిత్ర పాఠకులందరకూ తెలిసినదే.

# భారత దేశంలోని ఉప్పు పరిశ్రమ

## పరిశీలనకుచైనా ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, మే 19

భారతదేశంలోని ఉప్పుఉత్పత్తి విధానాలను పరిశీలించడానికి పదిమంది సభ్యులుగల ఒక ప్రతినిధి వర్గం చైనానుంచి న్యూఢిల్లీకివచ్చింది. చైనాప్రభుత్వ ఉప్పుఉత్పత్తి నిర్వహణశాఖ డిప్యూటిడైరెక్టరు యుంగ్ యెన్-టి దీనికి నాయకుడు

ఈ ప్రతినిధివర్గం నేడు భారత ప్రభుత్వ సాలుకమిషనరు శ్రీ ఆర్. యన్. వాసుదేవను కలుసుకొన్నారు. సముద్రపు నీటినుంచి నాణ్యమైన ఉప్పును తయారుచేసే విషయమై చర్చలు జరిగాయి

చెన్నపట్నం పంజాబురాష్ట్రంలో ఇప్పుడు 24,500 మగ్గాలుఉన్నాయి ఈ పరిశ్రమలో మొత్తం 39,200 మంది! చేనేతకార్మికులు పనిచేస్తారు ఈ పరిశ్రమవల్ల చేనేత కార్మికులయితేనేం, వారి కుటుంబాల వారయితేనేం మొత్తంమీద 1,04,200 మంది పొట్టపోసుకుంటున్నారు.

ఉన్ని నేత వస్త్రాలపై ఎక్సైజు సుంకాన్ని రద్దుచేయడంతో యీ పరిశ్రమలో ఉన్ని వస్త్రాల ఉత్పత్తి హెచ్చింది సాలీనా, మొత్తంమీద 2 కోట్ల 70 లక్షల గజాలు కృత్రిమ పట్టువస్త్రాలూ ఉన్ని నేత వస్త్రాలూ ఉత్పత్తి అవుతున్నాయి.

### కార్మికుల సగటు వేతనం

చేనేత కార్మికుని సగటు వేతనం తదితర పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు సగటు వేతనంకంటె చాలా తక్కువ. మరమగ్గాలతో పనిచేసే కార్మికుడు రోజుకు సగటున 8 గంటలు పనిచేస్తూ నెలకు 80 రూపాయల వేతనం సంపాదిస్తూఉంటే చేనేత కార్మికుడు అంతకాలం పనిచేస్తూ అందులో సగం మొత్తాన్ని కూడా ఆర్జించలేక పోతున్నాడు. పైగా, ఫ్యాక్టరీ కార్మికులకు బోనస్ సౌకర్యాలూ, ప్రావిడెంట్ ఫండ్, భీమా సౌకర్యాలూ కూడా ఎన్నో ఉన్నాయి ఇంజనీరింగు పరిశ్రమలో పని చేసే కార్మికుల వేతనాలతోపోల్చిచూస్తే చేనేత కార్మికుల ఆదాయం ఇంకా తక్కువ ఆ పరిశ్రమలో నిపుణులైన కార్మికుడు సగటున నెలకు 100 రూపాయలు సంపాదిస్తున్నాడు

ఈ రాష్ట్రంలోని మిల్లులకూ, చేనేత పారిశ్రామిక రంగానికీ అవసరమైన మొత్తంలో నూలు సరఫరా కావడంలేదు మద్రాసు, బొంబాయి మొదలైన రాష్ట్రాలనుంచి నూలు దిగుమతి కావలసి ఉంది. తక్కిన రాష్ట్రాలవలెనే, పంజాబు కూడా అనేక విక్రయ సమస్యలను ఎదుర్కొనవలసి వస్తోంది

### మేలిరకం ఉత్పత్తి సాధనాలు

మేలిరకం ఉత్పత్తి సాధనాలను ఉపయోగిస్తేతప్ప చేనేత వస్త్రాల ఉత్పత్తి విపరీతంగా హెచ్చదనీ, కార్మికులకు గిట్టుబాటు కాదనీ భారత ప్రభుత్వం గుర్తించి చేనేత పారిశ్రామిక రంగంలో మరమగ్గాలను ప్రవేశపెట్ట నిర్ణయించింది. భారతప్రభుత్వ విధానానుగుణ్యంగా పంజాబురాష్ట్రప్రభుత్వం 1956 57వ సంవత్సరకాలంలో చేనేత కార్మికులకు 500 మరమగ్గాలను కేటాయించింది మరమగ్గాలను నెలకొల్పుకోదలుచుకున్నవారికి 2500రూపాయల చొప్పున కార్మికులకు ఆర్థిక సహాయం ఇవ్వబడింది ఇందులో 1600 రూపాయలు మగ్గం ఖరీదుక్రింద, మిగిలిన వెయ్యి రూపాయలూ నిర్వహణ ధనంక్రింద ఇవ్వబడింది

చేనేత సహకార సంఘాల స్థాపన విషయమై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి పనిచేస్తోంది ఈ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని 40 వేల రూపాయల అనుమతిందబడిన మూలధనముతో ప్రభుత్వం ఒక కేంద్ర చేనేత సహకార సంస్థను వ్యవస్థీకరించింది. ఈ సంస్థలో బాలా వాటాలనుప్రభుత్వమే పుచ్చుకున్నది.

సెస్ నిధి పథకాలు చేనేత పారిశ్రామికాభివృద్ధికి ఎంతగానో దోహదం చేశాయి. సెస్ నిధినుంచి పంజాబు రాష్ట్రానికి 1953 54 వ సంవత్సరకాలంలో 3,38,450 రూపాయలూ, 1954-55వ సంవత్సరంలో 4,06,1400 రూపాయలు 1955-56వ సంవత్సరంలోకూడా అంతే మొత్తం 1956 57వ సంవత్సరంలో 5,07,675 రూపాయలూ కేటాయించబడింది ఈ నిధి సహాయంతో ప్రధానమైన కేంద్రాలలో చేనేత విక్రయ కేంద్రాలు నెలకొల్పబడ్డాయి.

# రష్యాలో భారతీయ భాషల అధ్యయనం

## వి. బెస్కోవ్నీ

భారత దేశంవల్ల, దాని సంస్కృతీ సాహిత్యాలవల్ల ముఖ్యంగా అక్కడిభాషలవల్ల ఆసక్తి రష్యాలో ఎప్పుడూ అధికంగానే ఉంటూ వచ్చింది; అయితే యీఆసక్తి యిటీవలి సంవత్సరాలలో, అంటే భారతదేశం స్వాతంత్ర్యంపొంది, సోవియట్, భారతదేశాలమధ్య స్నేహ సంబంధాలు మరింతగా పెంపొందినప్పటినుండీ, బాగా హెచ్చింది

శాస్త్ర విజ్ఞాన సంస్థలలోనూ, ప్రత్యేక పాఠశాలల్లోనూ, ప్రముఖ కళాలయాలలోనూ, విశ్వవిద్యాలయాలలోనూ, కళాశాలల్లోనూ యీ నాడు వందలకొద్దీ భారతీయ విద్యార్థులు భారతీయ భాషల్లో కృషిచేస్తున్నారు

లెనిన్ సంతకంచేసిన డిక్రీ ననుసరించి మాస్కోలోనూ, లెనిన్‌గ్రాడ్‌లోనూ స్థాపింపబడిన ప్రాచ్య విద్యాసంస్థలలో 1920 లోనే, ఆధునిక భారతీయ భాషలైన హిందుస్థానీ, బెంగాలీ భాషల అధ్యయనం ప్రారంభమైంది

సోవియట్ దేశంలో ఆధునిక భారతీయ భాషాశాస్త్ర పితామహుడైన అకాడెమీషియన్ ఎ. పి. బరన్నికోవ్, హిందీ, ఉర్దూ, మరాఠీ భాషలకు తొలివ్యాకరణాలు, పాఠ్యగ్రంథాలు 1926-1935 లో రచించారు. భారతీయ విద్యార్థ్యయన వేత్తలు కావడానికి వందలకొద్ది విద్యార్థులు యీ పాఠ్య గ్రంథాలను చదువుకున్నారు బరన్నికోవ్ రచించిన వ్యాకరణం, పాఠ్యగ్రంథాలయొక్క ఆయన సహోద్యోగులు, అనుచరులు రచించిన నాటియొక్క ప్రత్యేక లక్షణమేమిటంటే అవి విద్యార్థులకు భారతదేశపు సమకాలిక సాంఘిక, సాంస్కృతిక జీవితంగురించి తెలియజేసి, రోజువారీదుకలోవున్న పదజాలంతోపాటుగా, మన కాలపు సాంఘిక, రాజకీయ పారిభాషిక పదాలనుకూడా యిచ్చాయి.

ఆ తరువాతి సంవత్సరాలలో సోవియట్ దేశంలో ఆధునిక భారతీయ భాషల అధ్యయనం పెంపొందడంతో డి ఎ. దత్, ఎమ్.ఎ. పిర్యాయేవ్, బి డి. సెర్బియాకోవ్, వి ఎస్. మోస్కాల్యేవ్ తదితరులు

ఈవిక్రయ కేంద్రాలు 1954-55వ సంవత్సరంలో 9,95,495 రూపాయలూ, 1955 56 వ సంవత్సరంలో 32,48,480 రూపాయల విలువైన చేనేత వస్త్రాలు విక్రయించారు.

నేత పనివారికి నిర్వహణ ధనాన్ని సమకూర్చే నిమిత్తం మగ్గానికి 200 రూపాయలు చొప్పున చేనేత సహకార సంఘాలకు ఆర్థిక సహాయం ఇవ్వబడింది. ఈ పథకము క్రింద 1955 55 వ సంవత్సరంలో ప్రభుత్వం మొత్తం 1,50,000 రూపాయలు మంజూరు చేసింది అదేసంవత్సరంలో ఈపథకంక్రింద 1,10,000 రూపాయలు సబ్సిడీలుగానూ 15వేల రూపాయలు అప్పులుగానూ కూడా మంజూరు చేయబడ్డాయి.

చేనేత వస్త్రాల వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రచారంకూడా విరివిగా సాగింది వార్తా పత్రికలలో ప్రకటనలూ, సినిమాలలో స్లైడులూ వెయ్యడంద్వారానూ, ప్రదర్శనాలలోనూ, ఉత్సవాలలోనూ పాల్గొనడంద్వారానూ విరివిగా ప్రచారం సాగించబడింది ఇందుకై 1954 55వ సంవత్సరంలో 9,671 రూపాయలు వెచ్చించబడింది. 1955-56వ సంవత్సరంలో ఇందుకు 4,064 రూపాయలు వెచ్చించబడగా 1956-57వ సంవత్సరంలో ఆ ఖర్చు 12 వేల రూపాయలకు పెరిగింది

చేనేత వస్త్రాలను విశేషముగా ఉత్పత్తి చేయడం వాటిని చవుకగా విక్రయించడం- ఈ రెండులక్ష్యాలూ సాధింపబడాలంటే చేనేత మగ్గాల స్థానంలో మరమగ్గాలను ప్రవేశపెట్టాలి అయితే చేనేత మగ్గాలపై పని చేసే కార్మికులకు ప్రత్యామ్నాయమైన ఉపాధి సౌకర్యం కల్పించనంతవరకూ యీ మార్పును ప్రవేశపెట్టరాదు. అందుచేత యీ మార్పు క్రమంగానూ, దశల వారీగానూ రావలసిఉంది మరమగ్గాల ద్వారా యీ పరిశ్రమను పూర్తిగా పునర్వ్యవస్థీకరించబడేవరకూ చేనేత పరిశ్రమకు ప్రభుత్వం విధిగా సహాయము చేయవలసి ఉంటుంది.

# ఆసియా పండితులకు ఆహ్వానం

అమెరికా విశ్వవిద్యాలయాలలో

న్యూయార్క్, మే 15

పోర్డు ధర్మసంస్థ వారి చ్చి న 8,00,000 డాలర్ల గ్రాంటు వల్ల రాబోయే ఐదు సంవత్సరాలలోను సమీపప్రాచ్యం ఆసియాలనుంచి 40 మంది శాస్త్రజ్ఞులు వైజ్ఞానిక నాయకులు అమెరికా విశ్వకళాపరిషత్తులకు వస్తారు.

ఈ గ్రాంటు కొలంబియా, హార్వర్డ్ కేలిఫోర్నియా షికాగో విశ్వకళాపరిషత్తుల కివ్వబడింది.

ఈ విద్యాసంస్థలలో ప్రతి ఒక్కటీ ఏటేటాఇద్దరే సివిద్వాంసులను ఎన్నిక చేసి రప్పిస్తుంది వివిధ విద్యా విషయాలకు సమమైన ప్రాతినిధ్యము భాయంగా లభించేటట్లు ఈ ఆహ్వానాలు సమన్వయపరచబడుతాయి.

ఇండియా, సింహళం, మధ్య ప్రాచ్యం, అగ్నేయ ఆసియా, దూర ప్రాచ్యం ప్రాంతాల నుంచి విద్వాంసులు వస్తారు. వారి ప్రయాణానికి పోషణకు పోర్డు గ్రాంటులువీలుకల్పిస్తాయి

ఉద్యోగాలు చేసుకుంటూ, వేరు విధంగా అయితే ఇక్కడ కొంత కాలంపాటు విద్యా సమపార్జనకు తీరిక లభించని వారిని ఎన్నిక చేయడానికి ఈ విద్యాసంస్థలు కృషిచేస్తాయి. దతభాస్తులు పెట్టుకునే పద్ధతి గాక విశ్వకళా పరిషత్తులు ఆహ్వానాలుపంపే పద్ధతిని ఈ కార్యక్రమం జరుగుతుంది

హిందుస్తానీ పాఠ్యగ్రంథాలూ ఐ. డి. సెర్

హబ్ డబ్

పిల్లల సర్వరోగ నివారిణి. సీసా: 0-6-0 వాడు పద్ధతి: వాడు పద్ధతి సీసాలో వుంటుంది.
అన్ని మందులషాపుల లోను దొరుకును-
దేశీ దవాఖాన
ఫోన్: 4984.
సికింద్రాబాద్ మార్కెట్, హైదరాబాద్-1



ఫ్లాట్ స్టీల్ వస్తువుల కొరకు
మంగళ్ టాంక్ కో
సుల్తాన్ బజార్
హైదరాబాద్ - ద.
ఒక్క ఒక్క నమ్మకమైన కేంద్రము



ఒక క్షణము లో
* టైమ్ * తేదీ * రోజు
తెలుసుకొనుటకు,
క్యాలెండర్ వాచ్ కొనండి.
ఆషావాచ్ కంపెని.
ఆబిడ్ రోడ్ - హైదరాబాద్.
(K.P) ఫోన్ 5518.



నవన్న రకముల అందమైన చీరలు
ఫ్యాషన్స్
పార్క్ లేన్ (ఫోన్: 62588) సికింద్రాబాద్
FASHIONS PARK LANE SEC'BAD PHONE: 62588


# గీత పనివారలకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు

## తెలంగాణా మద్య నిషేధానికి ముందుకల్పించబడాలని గౌతులచ్చన్న

కరీంనగర్, మే 19

తెలంగాణాలో మద్య నిషేధాన్ని విజయవంతంగా అమలు జరుపుటకు ఇప్పుడు ఈ వృత్తిలో ఉన్నవారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాల చూపించాలని లేనిచో అక్రమంగా కల్లు గీయడం దొంగ సారాయి ఉత్పత్తి మున్నగు వక్ర మార్గాల ద్వారా వారు జీవనాన్ని వెళ్ళబుచ్చుకొనే ప్రమాదమున్నదని గౌతు లచ్చన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఈ నెల 15, 16 తేదీలలో కరీంనగర్ పట్టణం జరిగిన ఆంధ్ర ప్రదేశ్ గౌడ మహాసభకు అధ్యక్షత వహించారు వీరు. ఈ రెండు రోజుల సభకు దాదాపు 500 మంది డెలిగేట్లు హాజరయినారు. వీరిని ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కొండా లక్ష్మన్ ప్రారంభించారు.

మహాసభలను ప్రారంభిస్తూ శ్రీ లక్ష్మన్ వివిధ కులాలవారు వివిధ సంఘాల విస్తరణకొరకే కళ్ళాన్ని తమ విజారాన్ని వెలిబుచ్చారు. ఇందువల్ల కుల తత్వం పెచ్చు పెరగగలదని పెద్దలుపడిన తరగతుల వారంతా ఒకే సంఘంగా విస్తరుటకు చాలునన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. హైదరాబాదు జేటేత నవకార సంఘాల మూడిరిగానే గౌడులు గూడా నవకార సంఘాల విస్తరణ కొనడం తగునని నలహా ఇచ్చారు. భగవంతరావు ఎం. ఎల్. ఎ. గుంటూరు చోక్కారావు ఎం. ఎల్. ఎ. కరీంనగరం గారలుగూడా ప్రసంగించారు ఈ సభలందు. గౌడులకు సంబంధించిన వివిధ సమస్యలపై తలు తీర్మానాలు గూడా చేయబడినవి.

## వర్కుని పౌరుషం

### లోయిమ్మది దిగుమతి లైసెన్సుల అప్పగింత

న్యూఢిల్లీ, మే 18

భారతదేశానికగలవిదేశీ ద్రవ్యపు కొరత పరిస్థితిని అభివృద్ధి పరచుటలో ప్రభుత్వానికి తోడ్పడే ఉద్దేశంతో ఒక కొంతభాగ వాణిజ్యం కొత్త లోయిమ్మది దిగుమతి లైసెన్సుల ప్రభుత్వానికి అప్పగించారు.

ఏప్రిల్ 30 వ తేదీన జరిగిన లోనిఎగుమతులదిగుమతులకొరకు ఫీక్ కంట్రోలర్ పద్ధతిన ఇకను కొత్త అందరికతో ఎక్కువ లైసెన్సులను ఎక్కువ కోటాలను కోరక తనపద్ధతుల లైసెన్సుల ఇచ్చివేశారు. ఈతను ఒక పౌరుషం నిర్మాణ సంస్థ ప్రతినిధి- ఇందుకు అనుకి కృతజ్ఞతలు తెలుపబడినవి-

# సాధారణ మానవుడు కోరేది శాంతి

## కాని యుద్ధం కాదు

### భారతదేశం శాంతికై చేయగలిగిన కృషి చేస్తున్నదని కేంద్రరక్షణశాఖ ఉపమంత్రి వివరణ

అంబాలా, మే 19

కేంద్ర రక్షణఉపమంత్రి సర్దార్ సుర్జిత్ సింగ్ మజీతియా ఇక్కడ భారతదేశానికి ఏ దేశంపట్ల ఇదు భావంగాని దురాక్రమణ కాంక్షగాని లేదని స్పష్టం చేశారు.

సనాతన ధర్మ కళాశాల స్నాతకోపన్యాసాన్ని చేస్తూ వీరుపాతారణ మానవుడు శాంతిని కోరుతున్నాడు కాని యుద్ధాన్ని కాదని అన్నారు- ప్రజాభిప్రాయం ఇట్లా ఉన్నా పెక్కు దేశాల నాయకులు తమ దేశాల అణు ఆయుధాల ఉత్పత్తి పోటీలో తగిల్చారని భారతదేశం తాను చేయగలంత వరకు ప్రపంచశాంతికి విశేషాలు కర్తవ్యాలకు కృషిచేస్తున్నదని వివరించారు-

కట్టుబడ్డులేనియమములు శాంతికై కృషిచేయాలని కోరారు- మత కుల తత్వాలు పెచ్చుపెరుగుతుండడాన్ని గూర్చి పర్దార్ సుర్జిత్ సింగ్ హిందువులు సిక్కులు, ముస్లింలు ఇతరులు పరస్పరం అనుమానించుకొనకుండ ఒకరిపై ఒకరు విశ్వాసాన్ని కలిగివుండాలని కోరారు- భారతదేశం ఒకటి అంతా ఒకే జాతి అని గమనించాలని కోర్కె వ్యక్తంచేశారు- రాష్ట్రీయ పర్గతత్వాలు దేశ ప్రయోజనాలకు భంగకరమన్నారు- విద్యావంతులు గ్రామాలకువెళ్లి సేవచేయాలని అన్నారు దేశం బలపడగలదని అన్నారు- ప్రజలనైతిక విలువ పెరగాలని చెప్పారు.

## హనుమంతరావు కమిటీ రిపోర్టును పరిచురించాలి

### ప్రభుత్వానికి

నుఖ్దుమ్ మొహియొద్దీన్ విజ్ఞప్తి

హైదరాబాద్, మే 19

నిపుణులు మరియు నిపుణులు కానట్టి కార్మికుల వేతనముల పునః పరిశీలించుటకు పూర్వ హైదరాబాద్ ప్రభుత్వం నియమించిన హనుమంతరావు కమిటీ రిపోర్టును ప్రభుత్వం ప్రచురించాలన్న శాసన సభ్యుడు సంఘ అధ్యక్షులు మహదేవ్ సింగ్ దిమాండును ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు నుఖ్దుమ్ మొహియొద్దీన్ బలపరచారు.

నుఖ్దుమ్ మొహియొద్దీన్ ఒక పత్రికా ప్రకటనలో ఆహార ధాన్యాల ధరలు పెరిగాయని మన్నుల భారాన్ని ప్రభుత్వం హెచ్చిస్తుండటంవల్ల నీడ మరియు మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తి ఇంకా పడిపోగలదని అందువల్ల కార్మికుల వేతనాల హెచ్చింపు నేడు అధికంగా కలదని పేర్కొన్నారు. వేతనాల హెచ్చింపులో చేయబడే జాప్యం తీవ్రమైన పారిశ్రామిక అసంతృప్తికి దారితీయగలదని వీరు వివరించారు.

## వరంగల్ జిల్లాలో అభివృద్ధి పనులు

### జిల్లా బోర్డు కార్యదర్శి వివరణ

వరంగల్లు, మే 19

ప్రథమ పంచవర్ష ప్రణాళిక కాలంలో వరంగల్లు జిల్లాలో 60 పాఠశాల భవనములు, 8 ఇతర విశిష్టమైన పనులు, 20 కాలువల మరియూ రోడ్ల నిర్మాణం జరిగిందని జిల్లా బోర్డు కార్యదర్శి మా విలేఖరికి తెలియజేశారు. మొత్తం వీటి క్రింద పరుసగా రు. 4,72,352 రు. 26,933,00 మరియు రు. 44,000-00 ఖర్చు చేయబడినవి.

రెండవ పంచవర్ష ప్రణాళిక రెండవ సంవత్సరం కాలంలో ఇంతవరకు 47 పాఠశాల భవనాలకు రు. 3,70,140 రూపాయిలు మంజూరు చేయబడినవనీ, ఈ పాఠశాల భవనాల దాదాపు పూర్తి చేయబడినవని కూడా తెల్పినారు.

జిల్లాంగ్, మే 19

అస్సాం రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశం జూన్ నెల 8 వ తేదీనుండి ప్రారంభమవుతుంది. ఇప్పటి శాసనశాస్త్ర కార్యక్రమాన్ని అనుసరించి జూన్ 13 వ తేదీన రాష్ట్ర బడ్జెట్ పత్రి పాదించబడగలదు-

## గోలకొండ గ్రంథాలయం

వందేశం.

ప్రతిగత భారత స్వాతంత్ర్య సంగ్రామ శత వార్షికోత్సవ పంచిక వెల రు 12-0.

విదేశీ పరిపాలనను తుదముట్టించడానికి, పరపీడనుండి విముక్తి భారత ప్రజానీకం నేటికి వందసంవత్సరాల క్రితము పోరాటాన్ని ప్రారంభించినది. ఆ పోరాటం బ్రిటిష్ వారు యీ దేశాన్ని తమఇనుపపిడికి లోబరుచుకుని ఉండడానికి శిక్షణయిచ్చి సిద్ధంచేసుకొన్న సైన్యంనుండే ప్రారంభమైంది. తిరుగుబాటుగా ప్రారంభించిన భారత సైన్యం లో పలు సంస్థానాధీశులు, ప్రజానీకం చేతులు కలిపినను తరువాత వీరిలో అయిలుదేరిన అనైక్యత నరియున నాయకత్వం లేకపోవడం మొదలగు కారణాలు ఉద్యమం విఫలతకు కారణభూతాలయినాయి.

ఇప్పుడు మనం స్వాతంత్ర్యాన్ని గడించి సోపరిస్థితి నమూల నిర్మాణానికి కృషి సల్పుతున్నాం- మన స్వాతంత్ర్య సంగ్రామ శతవార్షికోత్సవాన్ని కొద్దిరోజుల క్రితమే జరుపుకున్నాం. ఈసందర్భంలో ప్రచురించబడిన ఈపంచికలో అనాడు స్వాతంత్ర్య సమరం యే తీరుగా జరిగినది? అప్పుడు ప్రధాన భూమికను వహించిన విప్లవవీరుల చరిత్ర; తరోపాటానికి కారణమయిన అనాటి సాంఘిక రాజకీయపరిస్థితులు, ప్రజలలో జాగృతి మున్నగు అంశాల వివరించే వ్యాసాలు, భారత ప్రజల పోరాటానికి బ్రిటిషు కార్మికుల అండ, 1857 భారత విప్లవం పైనా ప్రజలకు ఎలాదోహద మయినది? ఈ స్వాతంత్ర్య సంగ్రామాన్ని గూర్చి కార్ల్ మార్క్స్ అభిప్రాయాలు మున్నగు విషయాలను సంపాదకులు చేర్చారు. పంచికలో వ్యాసాలతగిన చిత్రాలు దీనిని మరింత ఆకర్షకంగా చేశాయి- సంపాదకులు ఇట్టి అమూల్యమయిన పంచికనుతయారు చేయడంలో కనబరచిన శ్రద్ధ ప్రశంసింపదగింది

## ఇల్లుకూలి ముగ్గురి మృతి

అమృతసర్, మే 19

ఇక్కడ ఇల్లుకూలి పడటం వల్ల సైలానవతి అను 35 సంవత్సరాల యువతి, ఆమె 14 సంవత్సరాల కుమారుడు కేశవలాల్, మూడు సంవత్సరాల కూతురు ఉన్నత మరణించారు- తుమెశర్త మరో ఇద్దరు పిల్లలకు స్వల్పగాయాలు తగిలాయి


రేవ మహత్తర వారము.
ఎ. వి. యమ్. వారి
'మిస్ మేరీ'

ప్రభాత్
హైదరాబాదు.
ప్లాజా
సికింద్రాబాదు.
మరియు
అన్ని జిల్లాలలోను
కర్నాటక్ ఫిలిమ్స్ రిలీజ్.
Trupix



"మాయా బ
(తెలు
ఎం. టి. రామారావు,
ఎ. నాగేశ్వరరావు,
రేలంగి,
సి. ఎస్. ఆర్.
సావిత్రి,
మరియు సూర్యకాంత్
సాగర్ హైదరాబాద్
ప్యారడైజ్
సికింద్రాబాద్ యుద్ధకాలం
(ఎయిర్ కండిషన్డ్)
శ్రీరామ్- కొత్తగూడెం,
మెజిస్టిక్-మహబూబ్ నగర్.
రోజ్ - కరీంనగర్.
సుందర్- ఖమ్మంమోటా
ప్రేమ్ టాకీస్- నల్గొండ.
వెంకటేశ్వర్ టాకీస్
సుత్తుగూడెం.
ఫిలిమ్స్ రిలీజ్



6 వ మహత్తర వారం
సిప్పీ ఫిలిమ్స్ వారి
"మిస్టర్- X"
తారలు. అశోక్ కుమార్, నళినీజయవంత్, ప్రాణ్, జానీవాకర్, హెలెన్.
సంగీతం; యస్. దత్తా. దర్శకత్వం. నమూభాయ్ భట్ట.
ప్యాలెస్ హాయిద్రాబాదు
మనోహర్ సికింద్రాబాదు.
Trupix (ఫిలిమ్స్ రిలీజ్)



మీ కుటుంబమునకు ఒక చక్కని
నేషనల్-ఎక్కో రేడియో కొనిపెట్టండి!

రోజుమంతకాగల అనేకాది కుటుంబములు నేషనల్-ఎక్కో రేడియో ద్వారా పొందే సంగీతము మరియు వినోదముల క్రొత్త ప్రపంచములోని ఆనందమును మీరూ పొందండి! ధర రు. 195/- నుండి రు. 1200/- వరకు దొరకుతున్న జాబితాలో ఎంచుకుందుకు 12 దివ్యమైన మోడలులు ఉన్నాయి.

నేషనల్-ఎక్కో రేడియోలు మాన్ మూనైట్ చేయబడినవి

ఏ నేషనల్-ఎక్కో వ్యాపారివైనా యీ రేడియోలను ఉచితముగా పెట్టమని చిరునామా! ధరలతో పేరము పేజీ ఉచిత పత్రికను అడగండి. వీటిని మీరు సులభమైన వాయిదాల పద్ధతిలో కొనగలరు.



మోడలు 241: 6 వాల్వులుగల ఎసి/డిసి సెట్ మరియు 4 వాల్వులుగల డ్రై బ్యాటరీ సెట్. అన్ని వేవులపై ప్రసారములను వినవచ్చును. ... రు. 195/-



మోడలు 270/1: 'న్యూ కుమార్' రేడియో—6 వాల్వులు, 3 బ్యాండులు, ప్రత్యేకమైన మార్పుకోగలిగే డోర్ కంట్రోలు, పూర్వము కంటె పెద్ద ట్యూనింగ్ స్కేలు మరియు బ్యాలెన్స్, టోన్-అప్ మరియు టోన్ స్కీకరు పెట్టుకొను సౌకర్యాలు. ఎ.-270/1 ఎసి కరెంటుకోసము. మోడలు యు.-270/1 ఎసి లేక డిసి కరెంటు కోసము పనిచేయును. ధర రు. 300/-

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
ఎ: పేరా హౌస్, బొంబాయి 4 • 8 మదన్ స్ట్రీట్, కలకత్తా 13 • 1/18 మౌంట్ రోడ్, మద్రాసు • 36/79 పిల్లర్ బాక్స్ మార్క్ రోడ్, బెంగుళూరు • బ్రోగ్డియా కాలనీ, కాంపిటి చౌక్, ఢిల్లీ
GRA. 4907 (R)



26వ తేదీన గొప్ప విడుదల
గోయల్ వారి
నర్సి భగత్

తా॥ నిరూప్ రాయ్, లలితాపావర్, ప్రతిమాదేవి, రాధాకృష్ణ, మదన్ పురి.
సంగీతము. రవి
దర్శకత్వం. దేవేంద్ర గోయల్
రాయల్ కృష్ణ చిత్ర
హైదరాబాద్. హైదరాబాద్ సికింద్రాబాద్.
(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్



నేటి రాత్రి నేటి రాత్రి
అంజలి పిక్చర్స్
సువర్ణసుందరి
[తెలుగు]



తా॥ అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, గిరిజ, సూర్యకళ,
దీపక్ మహల్ హైదరాబాద్
కమల్ హైదరాబాద్.
రాజేశ్వర్ సికింద్రాబాద్.
ప్రభాత్ నిజామాబాద్.
హనుమాన్ రాయచూర్.
(Trupix) ఫిలిమ్స్ రిలీజ్. తదుపరిమార్పు: రాజరాజేశ్వరి వరంగల్.

...అప్పు
...500 వరకు అప్పుగా
...పడుపబెట్టుట కార్టు
...ంత కాళ్ళకై పొంద
...మలకై ఇంగ్లీషులో
...Commercial
...nange,
...Mahindra
Mansion,
M.G. Road, Bombay 1.

## ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం

కరీంనగర్ జిల్లాలో ఎన్నుకోబడిన కార్యవర్గం

కరీంనగర్, మే 19

ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘ అధ్యక్షులుగా టి. లక్ష్మన్న కార్యదర్శిగా సికింద్రాబాద్ మాజీ మేయర్ వి. సాంబయ్యగారలు ఎన్నుకోబడినారు. ఇక్కడ రెండు రోజులపాటు గౌడ మహాసభ జరిగినది.

ఎన్నుకోబడినవారి కార్యవర్గం ఈ విధంగా ఉన్నది:- ఉపాధ్యక్షులు ఇళ్ళెన లింగమ్‌గౌడ, ఎమ్. బుచ్చయ్య ఆంధ్ర కెంకటకవి కడుగూడి సూర్య నారాయణ- సహాయ కార్యదర్శులు:- అరెళ్ళబుచ్చయ్య (వరంగల్) మంగేని భగవంతరావు ఎం. ఎల్. ఎ. (ఖమ్మం) అయ్యన్న గౌడ (కర్నూలు) కోశాధికారి:- ప్రజాకవి లింగంగౌడ- సభ్యులు:- సింగిరి రామస్వామి (శ్రీకాకుళం) అక్కిలి అప్పలస్వామి (విశాఖపట్టణం) పిల్లి నారాయణ మూర్తి [తూర్పు గోదావరి] కట్టా సుబ్బారావు [పశ్చిమ గోదావరి] కొరకళ్ళ గణపతి (కృష్ణా) వి. కెంకటేశ్వర్లు (గుంటూరు) ఈగా జి కెంకయ్య [నెల్లూరు] ఎన్. మునిరత్నం [చిత్తూరు] డి. వి. బలవంతరావు [కడప] ఆర్. రామచంద్రగౌడ్ [అనంతపురం] జి. సరసింహ గౌడ్ [కర్నూలు] టి. అంజయ్య గౌడ్ [నల్లగొండ] వి. నారాయణ గౌడ్ (వరంగల్) వి. రాములు గౌడ్ [కరీంనగర్] అక్కి నారాయణ గౌడ్ [ఖమ్మం] హైదరాబాద్] కెంకటేశ్వరగౌడ్ [అదిలాబాద్] కూకర్ల నరసింగరావు [మెదక్] ఎమ్. వి. రామ [మహబూబ్‌నగర్] కొత్తంపల్లి సత్యయ్య [హైదరాబాద్] ఎల్. నరహరి గౌడ్ [హైదరాబాద్ నగరం] టి. ఎస్. గౌడ్ [సికింద్రాబాద్].

## నవ్యసాహితీసమితి నూతన కార్యవర్గం

హైదరాబాదు, మే 18

నవ్య సాహితీ సమితి సర్వసభ్య సమావేశం యీ సాయంత్రం శ్రీ కడుగంటి సీతారామయ్యగారి అధ్యక్షతన శ్రీ వేమనాంధ్ర భాషానిలయంలో జరిగి యీ క్రింద నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది:

అధ్యక్షుడు: కడుగంటి సీతారామయ్య, ఉపాధ్యక్షులు: నిడదవోలు వెంకట్రావు, బోయి భీమన్న- కార్యదర్శులు: పోతుకూచి సాంబశివరావు ఇనుకపల్లి దక్షిణామూర్తి- కోశాధికారి: టి. ఎ. భద్రరావు, సాహిత్యోపన్యాసకులు: జాఫర్, మందుర్తి అంజనేయులు, సింగరాజు వెంకటరమణమూర్తి కృష్ణమోహన్, పి. ఎస్. ఆర్. ఆంజనేయ శాస్త్రి- ఆర్థికోపన్యాసకులు: రఘురామరావు, ఎ. నారాయణరెడ్డి, శ్రీనివాసులు, ఎం. ఆనందం, ఎస్. సి. ఎస్. వెంకటాచార్యులు.

## పసిగెడసూళ్ళు ఇంకెన్నాళ్ళు? (స్వ- వి.)

మహబూబ్ నగరం, మే 18

కోస్గి పట్టణంలో వరంగల్ జిల్లాలో చేరినది- కోస్గి పట్టణములో ప్రతి ఆదివారం జరుగు సంతలో, ఇతర గ్రామములనుండి వచ్చిన వ్యాపారస్తులు దగ్గర విక్రయించు కిరాణా సామాను, కూరగాయలు మరియు తదితర వస్తువులు పసిగా పేదలో, గ్రామాధికారులు కావలి వాండ్లనుండి వసూలు చేయుచున్నారు ఇందువల్ల చుట్టుపట్ల గ్రామాదుల ప్రజలలో ఒకవిధమైన అసంతృప్తి కలుగుచున్నది- ప్రభుత్వం కొంటనేతు పసిగా వసూలు అవుటకనిగర్యతీసుకొనుట ముఖ్యము.

## కట్టెల బండ్లపై మామూళ్ళు

కోస్గి పట్టణములో విక్రయించుటకు వచ్చు కట్టెలబండ్లకు గ్రామాధికారులు, కొంతడబ్బు మామూలు పేరుతో వసూలు చేసుకొనుచున్నట్లు తేలకెల్లుచున్నది- పట్టణములో ఇంకనూ సాలార్ జంగ్ కాలపు మామూళ్ళు తప్పుటలేదని ప్రజలు అనుకొనుచున్నారు-

## అపహరింపబడిన ఆస్తి దొరుకుట

అందోలు, మే 19

అందోలు జాజాలా జాహీరాబాదు గ్రామములో ఒక సంవత్సరము క్రింద నకిలీనము రాజలింగముగారి యింటిలో దొంగతనము జరిగి జాజాపు పదిహేను వందల రూపాయల విలువగల నగలు అపహరింపబడినవి. ఒక సంవత్సరము తరువాత జోగిపేటకు అమ్మవచ్చిన కడియాలు గుర్తించబడి పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్‌గారి వెలువడగా వారు అనుమానితులను తమ కస్టడీలో తీసుకొని వారి యింట ఒక బంగారు గొలుసు ఒక దుమ్కు పోగుమున్నగునవి స్వాధీనపరచుకొనినట్టు తెలియజేశారు.

## కోరుట్లలో గ్రంథాలయ పునరుద్ధరణ

కోరుట్ల, మే 18

కరీంనగరము జిల్లాలోని కోరుట్ల గ్రామములో శిథిలావస్థలోనున్న 'భారతీయ గ్రంథాలయ' పునరుద్ధరణకై యువకులు పూనుకొని పుస్తకాధ్యక్షులు పూనుకొని పుస్తకాలు 400 పుస్తకములు సేకరించి శనివారం 14-5-57 న శ్రీ మూర్కుండేయ దేవాలయములో గ్రామ యువజన సంఘ శ్రీ సి. నారాయణ రెడ్డి గారి అధ్యక్షతన సమావేశమై- శ్రీ సి. ప్రభాకర్‌గారు ప్రారంభోపన్యాసము చేస్తూ గ్రంథాలయ గత చరిత్రను మరియు రజాకారు కాలములో అది యేవిధముగా నడుపబడినది వివరించి- మరియు గ్రంథాలయమునకు స్థానిక పురపాలక సంఘము సహాయపడాలని తీర్మానము చేసిరి- శ్రీ వి. లక్ష్మణ్, ఎ. నారాయణ, సి. వెంకట్ సర్వయ్య గార్లు గ్రంథాలయ అభివృద్ధిని వివరించిరి- తర్వాత శ్రీ ఎ. లక్ష్మణ అధ్యక్షులుగా, శ్రీ సి. ప్రభాకర్ కార్యదర్శిగా, శ్రీ టి. రాజగంగారాము గారు సహాయ కార్యదర్శిగా, శ్రీ ఎ. లింగమూర్తి గారు కోశాధికారి మరియు 5 గురు సభ్యులతో గ్రంథాలయ కార్యవర్గము ఎన్నుకోబడినది- శ్రీ కె. శంకర్ గారు లైబ్రేరియన్‌గా నియమింపబడినారు-

## ఆరోగ్య పరిశీలక పాఠశాలల అసిస్టెంటు సూపరింటెండెంట్లకు శిక్షణ

హైదరాబాద్, మే 18

హెల్తు విజిటర్స్ పాఠశాలల అసిస్టెంట్ సూపరింటెండెంట్లకై సీలోఫర్ హెల్తు స్కూలులో ఓరియంటేషన్ కోర్సు అఖిలభారత ఉపాధ్యాయశిక్షణసంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించబడుచున్నది- దీనికి భారత ప్రభుత్వ హెల్తు సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ మరియు యు-ఎన్-సాంకేతిక సహాయసంస్థవారి సహాయ సహకారము కలదు.

భారతదేశమందు ఇట్టి శిక్షణ ప్రారంభించబడుట ఇదే తొలిసారి- రెండునెలలపాటు సాగే ఈ శిక్షణకు ఎనమిది రాష్ట్రాలనుండి పదహేను మంది హాజరుకాగలరు వీరుఇర్కడ శిక్షణ పూర్తిచేసుకొన్న తర్వాత కమ్యూనిటీ ప్రాజెక్టులకు అవసరమగు 20 మంది హెల్తు విజిటర్ల శిక్షణలో తోడ్పడగలరు.

## హాయిదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం

హాయిదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరుగుతుంది.

## రక్షణ దళ ఉద్యోగుల సమ్మె

బొంబాయి, మే 18

నేవల్ డాకియార్డులో పనిచేసే 6000 మంది తోసహా సుమారు 10,000 మంది రక్షణదళ ఉద్యోగులు బొంబాయిలోని రక్షణదళాల ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ పిలుపునందుకొని నిన్న సమ్మెచేశారు.

రక్షణ ఉద్యోగులు ఈ క్రింద అభ్యర్థనలను ప్రజలు, అధికారుల దృష్టికి తేవడానికి ఈసమ్మె చేశారు. 1 కొత్త పే కమిషన్‌ను నియమించాలి. సత్వరమే కాంట్రాక్టిక్ సభలు యం చేయాలి. 2 కరువు భత్యాన్ని హెచ్చించాలి. 3 కేంద్ర ప్రభుత్వోద్యోగులందరికీ ఒకేవిధమైన సెలవు నియమాలు అమలుపరచాలి. 4 ప్రయాణ భత్యం యివ్వాలి.

సమ్మె ప్రశాంతంగా జరిగింది. ఈ జాయింటుగా అభ్యర్థనలు ఆమోదింపబడకుంటే కాలనిర్ణయం లేని సమ్మెకు పూనుకోగలమని సంఘం ప్రకటించినది.

## పాత పైపుల కొనుగోలు

భోపాల్, మే 19

టి. యూనుసుకి స్వామిగారు ఇలా తెలుపుచున్నారు:-

ఈమధ్య మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జిల్లాలో అన్నిదుకాణములలోను మార్కెటులలోను కొన్ని పాత పైపులు తీసుకోవడంలేదు- కారణం అడిగితే కాంగ్రెసులో చెల్లనివి మేము ఎలా తీసుకొంటామని చెపుతున్నారు- హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు గురించి భోపాల్‌కి కూడ తీసుకు వెళ్ళితే అక్కడకూడ కొన్ని పైపులు అడిగితే చేదలు తీసుకొనడం లేదు- దాని పల్లెటూళ్ళలో గ్రామములలో కూడ యిదే పెద్ద సమస్యగా ఉన్నది- ఈ గ్రామములు వరంగల్‌లో కాని లేక హైదరాబాదు, నిజామాబాదులో కూడ కర్రితిరుగుబాటులలో మార్కెటులలో రైల్వే స్టేషనులలో పెలాయిలతోను ఒక్క భోపాల్‌లోను దాని పరిసర గ్రామాదులలోను చెల్లకపోవడం చాల ఆశ్చర్యం కలిగించుచున్నది- దీనివల్ల పేద ప్రజానీకానికి చిల్లరగా ఖరీదు చేసుకోవడంలో ఇబ్బందులు పెరుగుచున్నవి- దాదే సాధుగారిని కొన్ని కొందరు విలువకు సగం డబ్బు మాత్రమే యిస్తూ బ్లాక్‌మార్కెట్ చేయాలంటూ తున్నారు-

## వరంగల్ జిల్లాలో అంటువ్యాధులు

[స్వ- వి]

వరంగల్, మే 17

వరంగల్లు జిల్లాలో గత నెలలో 15,000 టీకాలు 24,700 కలరా ఇంజక్షనులు తీయబడినవి- ఈ జిల్లాలో నర్సంపేట తాలూకాలో కలరా 20 మందికి సోకి ఆరుగురు 11 మంది చనిపోయినారు- మహబూబాబాదు 13 మందికి సోకగా అందులో [3] మంది చనిపోయినట్లు అధికారవర్గాలు తెల్పుచున్నారు.

వరంగల్లు పట్టణంలో మరి కొంతమంది కలరా సోకి వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు.

## శబ్దానుశాసనాంధ్ర భాషానిలయం

జూన్ రెండవ వారంలో వార్షికోత్సవం

వరంగల్, మే 18

తెలంగాణాప్రాంతంలో ప్రముఖ స్థానము వహించిన వరంగల్ శబ్దానుశాసన ఆంధ్ర భాషా నిలయము యొక్క వార్షికోత్సవము జూన్ నెల రెండవ వారములో జరుపుటకు కార్యవర్గము నిర్ణయించినది-

ఓరుగల్లులో ఈ భాషా నిలయము 1948 సంవత్సరములో స్థాపింపబడినది. భాషాభిమానులైన పట్టణ పౌరప్రముఖులు, విద్యావంతులు, విద్యార్థుల యథాశక్తి చందాలతో కాస్త్రి ప్రభుత్వము నెలకుయిచ్చు రు- 14-గ్రాంటుతో భాషానిలయ నిర్వహణ జరుగుచున్నది.

తెలంగాణా ప్రాంతంలో కొంచెమస్థాన మలంకరించి అలరారుచున్న ఈ గ్రంథాలయమునకు ముఖ్యముగా తగు వసతులుగల పక్కని భవనము లేని లోటును అధికారులకు అరికట్టబడి భాషానిలయ అభివృద్ధికై తగు ప్రత్యేక సహకారము అందుబడగలదని భావించబడుచున్నది.

భాషానిలయ రజతోత్సవము తరువాత ఈ సంవత్సరము "40వ సంవత్సర వార్షికోత్సవము" జరుపుకొనుచున్నది-

## అభ్యుదయసంఘస్థాపన

వేములవాడ, మే 19

ఈమధ్య శ్రీ మన్న దేవాలయం అభ్యుదయసంఘ పునరుద్ధరణకై సమాలోచనలు జరిగి నూతన కార్యవర్గం ఎన్నుకోబడినది- ఇదే కాకుండా "స్టడీ క్లాసెస్" మరియు నాట్యమండలి స్థాపించబడినది-

నూతన కార్యవర్గం వివరంగా ఉన్నది:-

అధ్యక్షులు:- గోపిశాస్త్రి, ఉపాధ్యక్షులు: శ్రీ రాజమూరి శర్మ, కార్యదర్శి: ఎస్- ప్రభాకర్ సహాయ కార్యదర్శి: కె- శ్రీధరి-

స్వీకర్తలు:- చంద్రమౌళి, కృష్ణమాచారి, అనంతరాజ శర్మ-

## గురుపరంపర జయంతి

సికింద్రాబాదు, మే 18

కంజరి గూడెములో శ్రీమదవధూత రాజదుగు శివరామదీక్షితుల వారు పీఠ రాజయోగాశ్రమమునందు యీ నెల 13, 14 తేదీలందు గురుపరంపరా జయంతి మహోత్సవములు జరిగినవి. వైశాఖపౌర్ణమి 13వ తేదీ ఉదయం పరంపరా గురుపూజ గావించి పూజా మహోత్సవమున్నూ, 14వ తేదీ ఉదయం విషయ నిర్ణయ సభయున్నూ, రెండురోజులున్నూ సాయంకాలములయందు వైరస్త్రీశాస్త్రి వరులగు శ్రీమదవధూత ఋషి శ్రీ దయానంద రాజయోగీంద్రుల వారి అధ్యక్షతన పీఠ సాంప్రదాయక మూలసిద్ధాంతములనుగురించి పలువురు ఉపన్యాసములు గావించిరి- 14వ తేదీనా శ్రీమతి యు. జ. పద్మశ్రీ శాస్త్రులు లక్ష్మమ్మగారి అధ్యక్షతను జరిగిన మహిళాసభయందు కొందరు విదుషీమణుల ప్రసంగించిరి,

## చర్లపల్లి చేనేత సహకార సంఘం

నల్లగొండ, మే 18

చర్లపల్లి చేనేత సహకార వార్షిక మహాసభ 15-5-57 శ్రీనాథుని జయంతి గారి అధ్యక్షతన జరుపబడినది.

సూతన కార్యవర్గం ఈ విధంగా ఉన్నది:-

గౌరవ కార్యదర్శులు: శ్రీ కాటి యాదగిరి ఉపాధ్యక్షులు కంజాతయ్య కోశాధ్యక్షులు, శ్రీ పంగరి లక్ష్మయ్య కార్యదర్శి- సభ్యులు: కంజి జానయ్య మునగం నర్సయ్య బల్లా లక్ష్మయ్య పెండెం లింగయ్య మిర్యాల అప్పయ్య కొంగలక్ష్మయ్య దొడ్డి చినముత్తయ్య.

## చేనేత ప్రచారము

జగిత్యాల, మే 18

చేనేత వారోత్సవ సందర్భంలో జగిత్యాల చే- న- సంఘంవారు తమ బ్రాంచ్ విక్రయ శాలల యందు మరియు ముఖ్యమైన పెద్దపెద్ద గ్రామాలలో బహిరంగసభలు, బుర్రకథలు నాటక ప్రదర్శనములు జరిపి ప్రభుత్వమువారు కల్పించిన సహాయమును తేలతెల్లముగా తెలుపుచు ప్రచారం చేశారు-

## రేడియో

### హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసైకిళ్ళు)

మంగళవారం, మే 21

ఉ॥ 6-50 సుప్రభాతం (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 నిడుమామూడి రంగయ్య: నాదస్వరం, 7-45 క-వా, 8 00 అం వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ గాత్ర సంగీతం, 8-45 కన్నయాలాల్: భజన్, 9 00 వర్తమాన సమాప్తి-

మ॥ 12-30 మిశ్రమ చిత్రాలు (భ), 12-50 తు-వా, 1 00 మహిళా సమాజము, 1 30 నాదస్వరం (భ), 1-50 తె-వా, 2 00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కన్నయాలాల్: భజన్ 5-45 హిందూస్థానీ సంగీత పాఠం, 6-00 స్థానిక ప్రకటనలు, 6 05 పాంతీయవార్తలు, 6-15 నాదస్వరగోష్ఠి 6-30 గ్రామ సీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 ప్రసంగము (ఉర్దూ), 7-45 నిడుమామంగళం (భ), 7-50 సీత్, భజన్, 8 00 మాదిరి రాత్రి మస్సీ: ఖయాల్, 8-30 ఆర్. స్వామినాథన్, 9 00 అం వా, 9 15 ఉ-వా, 9-30 యాకూబ్ నాజిర్ (ఉర్దూ) రచన: సకీర్ అహ్మాండీ, 10-00 మాదిరి రాత్రి మస్సీ: ఖ యా ల్, 10 30 వర్తమాన సమాప్తి.

### విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 సుప్రభోదయం 6 35 ప్రసార వివరాలు 6-40 భక్తిరంజని (సం), 7-00 తె-వా, 7 15 నిడుమామూడి రంగయ్య. నాదస్వరం 7- 45 సంగీత శిక్షణ 8-00 అం. వా, 8- 15 ప్రసారసమాప్తి.

మ॥ 1- 00 మహిళా సమాజం 1- 30 నాదస్వరం (భ), 1- 40 హిం. వా, 1 50 తె వా, 2 00 కిశోర్: నిలయ విద్యార్థులు 2- 15 పద్యాలిక: నిలయ విద్యార్థులు 2- 30 వర్తమాన సమాప్తి.

సా॥ 5- 30 నిడుమామూడి రంగయ్య: నాదస్వరం 6- 00 స్థానిక ప్రకటనలు, 6 05 ప్రాంతీయ వార్తలు, 6- 15 గ్రామస్థుల కార్యక్రమము 7- 00 తె. వా, 7- 15 గ్రామస్థుల కార్యక్రమము 7- 30 వీరాభిమన్య నాటిక సర్వేశ్వరరావు బృంద కనక లింగేశ్వర రావు 9- 00 అం. వా, 9- 15 సాహిత్య సంధ్య 9- 30 ఎ. వి. ఆర్. వాద్యబృందము 10- 00 మంగళంపల్లి బాలమురళి కృష్ణ (ఎ- వి.), 10- 30 ప్రసార సమాప్తి.

## బి. ఆర్. సి. గ్రంథాలయము

మల్కాజిగిరి, మే 19

కాప్రూజీ రావు యే మన్ క్లబ్బు కార్యవర్గము ఇటీవల సమావేశము అయి బి ఆర్-సి. సంచార గ్రంథాలయ ప్రారంభోత్సవము జూన్ మాసములో క్రొత్తగా నిర్మింపబడిన పాఠశాలలో భవన ప్రారంభోత్సవ సందర్భమున జరుపవలెనని నిర్ణయించినది. ప్రస్తుతము యీ సంచార గ్రంథాలయము విద్యాలయాదుల స్కూలు విద్యార్థులకూడ మరియు లాలాగూడాలో పుస్తకములు సర్క్యులేటు చేయుచున్నది-

## ఏప్రిల్‌లో పంచదార ఉత్పత్తి

కలకత్తా, మే 19

భారత పంచదార మిల్లులసంఘం ఇస్తున్న వివరాలనుబట్టి 1957 ఏప్రిల్‌లో పంచదార ఉత్పత్తి 277 టన్నులు- మరియు కాలంలో ఉత్పత్తి అయిన మొత్తం పంచదార 182298 టన్నులు- గతసంవత్సరం ఏప్రిల్‌లో జరిగిన పంచదార ఉత్పత్తి 251 టన్నులు-

## వన్నెల వ్యతిరేక దినం

యు. పి. లో మే 26న జరుపవ జనసంఘ నిర్ణయం

అలహాబాద్, మే 19

యు. పి. రాష్ట్ర జనసంఘ మే 26వ తేదీని వన్నెల వ్యతిరేక దినంగా జరుపుట భారతీయ జనసంఘం నిర్ణయించినది.

యు. పి. జనసంఘ జాయింట్ సెక్రెటరీ రామ్‌ప్రకాశ్ ఈవిషయాన్ని తెల్లడిస్తూ కేంద్రప్రభుత్వంలోగల పాలకులకన్నవలెనుకున్నారు.

## కాశ్మీర్ సమస్యపై చర్చ

ఇండో, సిలోన్ ప్రధానుల సమావేశంలో

కొలంబో, మే 19

కొలంబోనుండి అందుతున్న సమాచారమునుబట్టి ఈ సమావేశంలో కాశ్మీర్ సమస్యను గూడా చర్చించినట్లు సిలోన్ ప్రధాన పత్రికా ప్రతినిధులకు తెలిపారు. ఇంకా వీరు ఇండో సిలోన్ సమస్యలు కాకుండ చర్చించారని అందు సిలోన్‌లోని భారతీయుల సమస్య గూడా ఒకటని సూచించారు-

## సెంట్రల్ రైల్వే

రైల్వేడాక్యుమెంట్లు పోవుట

ఈ మధ్యన సూచించబడిన డాక్యుమెంట్లు ఆయా రేల్వే పరిధిన స్టేషన్లలో కాన్పించుట లేదు. ఇవి పోయినవాని కింద లెక్క కట్టబడినందున ఇవి దుర్వినియోగము కాకుండా ప్రజలు మోసపోకుండా జాగ్రత్త పడవలసినదిగా తెలుపబడుచున్నది:-

(1) నాసిక్‌రోడ్:- లోకల్ పేడ్ స్టాన్లీపేడ్ బుక్ నెం 1405 పోలియో నెంబర్ 10 యొక్క మూడు ఫాయిల్‌లు (2) బుల్ గాడీ లోకల్ పేడ్ పార్సిల్ బిల్ బుక్ నెం 5297 పోలియో నంబరు గల యొక్క మూడు ఫాయిల్‌లు- (3) మన్మాడ్:- ఫారిన్ టూరిస్ట్ పార్సిల్ బిల్ బుక్ నెం 6107 పోలియో నెంబరు 28 యొక్క అన్ని మూడు ఫాయిల్‌లు. (4) మహిలాబాద్: ఫారిన్ టూరిస్ట్ పార్సిల్ బిల్ నెం- 547 పోలియో నెం. 17, 29, 45 గార్డు ఫాయిల్‌లు నెం- 19 పోలియో యొక్క రిసీట్ మరియు రికార్డు ఫాయిల్ పోలియో నెం. 80, 48, 18 యొక్క రికార్డు ఫాయిల్‌లు. (5) నుబల్ కర్:- లోకల్ టూరిస్ట్ గూడ్స్ ఇన్‌బాయిస్ రిసీట్ బుక్ నెం- 8878 పోలియో నెం- 8578/100 రైల్వే రిసీట్ పాయిల్. (6) భుసావల్: లోకల్ ఎక్స్‌పోర్ట్ రిసీట్ బుక్ నెం. 4167 పోలియో నెం. 1 నుండి 50 వరకు ఫాయిల్ త్రిప్లికేట్‌లో (పూర్తిగా జారవిడిచినది)

మదీన దర్‌బార్ అగర్ బత్తి
బిజిస్టర్

అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది

6 వ మహత్తర వారం
గురుదత్ వారి 'ప్యాస'
తారలు: గురుదత్, మాలాసిన్హా, షమ్‌షమ్, రహమాన్, వహీదారహమాన్, జానివాకర్,
దర్శకత్వం. గురుదత్. సంగీతము యస్. డి. బర్మన్
జమ్ ఖుద్ అజంతా
హైద్రాబాదు. సికింద్రాబాదు.
నేడు 2 ఆటలు: 6 30 మరియు 9-30 గం॥
(Trupix) యూనిక్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి
మోడరన్ థియేటర్స్ వారి
వీరకంకణం
(తెలుగు)
తారాగణం: ఎన్- టి- రామారావు, రేలంగి, జగ్గయ్య, జమున, కృష్ణకుమారి,
గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి, కె. వి. యస్. శర్మ,
దర్శకత్వం: జి. ఆర్. రావు సంగీతము. దక్షిణామూర్తి.
ఒకేవ్యయము: దిల్‌షాద్ మినర్వా చౌదరి
హైద్రాబాదు. సికింద్రాబాదు. వరంగల్.
పూర్ణాపిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి
5 వ మహత్తర వారం
సారథి చిత్రం
"పెద్దరికాలు"
తా॥ అంజలి- జగ్గయ్య- రేలంగి- గిరిజ- పెరుమాళ్ళు-
ప్యారమౌంట్ రీగల్
సికింద్రాబాదు. హైద్రాబాద్.
రాజరాజేశ్వరి వరంగల్.
[Cima] నవయుగ రిలీజ్.

Edited Printed & Published by N. Narottam Reddy, M. A For the Golkonda Patrika Ltd. at the Golkonda Press Hyderabad